యాకయ్య సేవలు మరువలేనివి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-గోవిందరావుపేట


మరిచి పోలేని ఓ మంచి మనిషి, ప్రజల మనిషి తోటి యాకయ్య అని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో యాకయ్య వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. నాగరాజు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. విద్యార్థి దశనుండే ఉద్యమాల్లో యాకయ్య చురుకైన పాత్ర పోషించారని అన్నారు. పీపీఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 10 మార్చి 2023

మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వాహన తనిఖీలు



నవతెలంగాణ-మహాదేవపూర్

ఎస్సై పీఎస్ భవాని సేన్ ఆధ్వర్యంలో సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేదంటే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చ రించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు ఉన్నారు.

విద్య ,వైద్య, ఆరోగ్య రంగాలపై అధిక దృష్టి సారించాలి

- కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ సందీప్

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్య, వైద్యఆరోగ్య రంగాలపై అధిక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ సందీప్ అన్నారు. ఆస్పిరేషన్ జిల్లాకు సంబంధించిన పురోగతిపై గురువారం జెన్కో సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో ఆస్పిరేషనల్ జిల్లాలలో జయశంకర్ భూపాలపల్లి గత సెప్టెంబర్‌లో 81 ర్యాంకింగ్ లో ఉందని, ప్రస్తుత జనవరి నెలకు సంబంధించి విడుదల చేసిన ర్యాంకింగ్‌లో 31 స్థానానికి చేరుకుందని కలెక్టర్ వివరించారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విద్యా, వైద్యరంగంలో కృషి చేసిన అధికారులను ప్రశంసించారు. హైదరాబాద్ నగరంలో సైతం రోడ్డు పై చెత్త వేయడం 80శాతం మేర తగ్గి పోయిందని అన్నారు. ప్రపంచంలోనే మన భారతదేశం ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని అన్నారు. మరో 7 సంవత్సరాలలో 3వ ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తుకు విద్యార్థులను సన్నద్ధం చేసే విధంగా వారికి మెరుగైన శిక్షణ నైపుణ్యాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ గర్భిణుల ఏఎన్సి రిజిస్ట్రేషన్ 97శాతం, పౌష్టికాహారం 98శాతం, ఆస్పత్రులలో డెలివరీస్ 100శాతం, సామ్, మ్యామ్ పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గించామని తెలిపారు. ఎనీమియా నుంచి సంరక్షించేందుకు గత డిసెంబర్ నుంచి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. 100శాతం పాఠశాలలో తాగునీరు సరఫరా ఉందని, పిల్లలకు పాఠ్యపుస్తకాలు అందిస్తు న్నామన్నారు. 99.57శాతం పాఠశాలల్లో ఉపాధ్యాయుల నిష్పత్తి సక్రమంగా ఉందని, 96.11శాతం పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకంగా నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్ ఉన్నాయని తెలిపారు. 12 రకాల మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో మొదటి దశలో 149 పాఠశాలలో పనులు చేపట్టామని, మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. దిశ స్వచ్ఛంద సంస్థలతో భాగస్వామ్యం అవుతూ విద్యార్థులలో ఆంగ్ల పదాల పరిజ్ఞానం పెంచే దిశగా 11 పాఠశాలలలో స్మార్ట్ టీవీలు అందించామని, హెడిఎఫ్‌సి బ్యాంకు సిఎస్ ఆర్ నిధులతో 31 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. బైజుస్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో 35 మంది ఇంటర్ విద్యార్థులకు ఎంపిక చేసి జేఈఈ, నీట్ కు సంబంధించిన కోచింగ్ మెటీరియల్ తో కూడిన ట్యాబులు పంపిణీ చేశామని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ను మిల్లెట్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత సంవత్సరం 644 మంది రైతులు 811 ఎకరాలలో వానకాలం యాసంగిలో కలిపి మిల్లెట్ సాగు చేశారని అన్నారు. రూ.1.36 కోట్ల విలువగల విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. చెల్పూరు వద్ద రూ.10లక్షలతో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సబ్సిడీ అందజేస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 622 మంది రైతులు 1934 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఆర్డిఏ పీడీ పురుషోత్తం, సీపీఓ డీడబ్ల్యూఓ శామ్యూల్, డీపీఓ ఆశలత, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్,జి ల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణలో అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ, ఆర్థికంగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 96మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదిముబారక్, 28మంది లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులు మొత్తం సుమారు రూ. కోటి10లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. విద్య వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమదృష్టితో చూస్తూ సంక్షేమ ఫలాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు ప్రశ్నిస్తున్న క్రమంలో ఐటీ, ఈడి దాడుల పేరిట రాష్ట్ర ప్రభుత్వ ఆస్తిత్వాన్ని దెబ్బతీస్తోందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపాలిటీ చైర్మన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మండల లావణ్య పట్టణ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

నవతెలంగాణ- ములుగు

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్ బాయ్స్అండ్‌గర్ల్స్‌కు హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్షలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఎమ్మెస్పి జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ విద్యార్థులకు మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వసతి లేకపోవడంతో అనేకమంది షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులను సంప్రదించినా స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పెడతామని గొప్పలు చెప్పి నేడు స్పందించక పోవడం సరికాదన్నారు. ఏజెన్సి ములుగు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందాలంటే వెంటనే గిరిజన యూనివర్సిటీ తరగతులను ప్రారంభించాలన్నారు. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో విద్యార్థులు హాల్ టికెట్ కోసం ఫీజులు వేళల్లో కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అనేక పాఠశాలల్లో కనీసం సబ్జెక్టుకు టీచర్లు లేక బోధన కుటుంపడుతోందన్నారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కాలం వెళ్ళదీస్తున్న ఎస్ఎంహెచ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ కేశవ్, బాలేశ్వర్, సుమంత్, సందీప్, అఖిల్, యుగేందర్,నితిన్, నరేష్, ఉదయ్, రోహిత్, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్, ఏప్రిల్ 3 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 35142మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. ఇందులో మొదటి సంవత్సరంలో 18630మంది, రెండవ సంవత్సరంలో16512 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 49కేంద్రాలు ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 49మంది చీఫ్ సూపరింటెండెంట్లు , 49 శాఖాధికారులతో పాటు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 3 సిట్టింగ్ స్క్వాడ్, 10 కస్టడీయన్స్ టీములు ఏర్పాటు చేశామని అన్నారు. ఏప్రిల్ 3 నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు జరుగు పదవ తరగతి పరీక్షలకు బాలురు 6011 మంది,బాలికలు 5727 మంది మొత్తం 11,738మంది హాజరు కానున్నారని అన్నారు. ఇందుకోసం ఏబీసీ సెంటర్లుగా విభజించినట్లు తెలిపారు. ప్రశ్న పత్రాల స్టోరేజికి 68 సెంటర్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించు పరీక్షలకు ఫ్లైయింగ్ బృందాలు, సిటింగ్ స్క్వాడ్ , కస్టోడియన్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పోలిస్‌శాఖ ప్రశ్న పత్రాల స్టోరేజి, తరలింపులో, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. తహసీల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఆర్వో వాసు చంద్ర, కాజీపేట ఏసిపి శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ , డీఈఓ అబ్దుల్ హై, డీపీఓ జగదీశ్వర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఆర్టీసి నుండి బాలునాయక్, పాల్గొన్నారు.



మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో మంచి నీటి సమస్యలు లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలసభకు హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలసభకు అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అనిల్ కుమార్‌ను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలసభ వేదికగా మహిళా ప్రజాప్రతినిధులను, మహిళా అధికారిణిలను ఎమ్మెల్యే సన్మానించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకై పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సొంతం

- ముగిసిన 'రాజన్న యువసేన' క్రికెట్ టోర్నమెంట్స్
- మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

లక్ష్య సాధనకై పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సొంతమవుతుందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రారంభమైన రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ముగిసిన నేపథ్యంలో గురువారం బహుమతుల ప్రధానం చేశారు. మొదటి స్థానంలో రఘునాథపల్లి మండలం రూ. 30వేలు జ్ఞాపిక, ద్వితీయ బహుమతి రూ.15వేలు జ్ఞాపిక, మీదికొండ, మూడో బహుమతి జ్ఞాపికను మల్కాపూర్ గ్రామాలు గెలుచుకున్నాయి. నియోజక వర్గ కో ఆర్డినేటర్, సాగునీటి సాధన కమిటీ కన్వీనర్, మాజీ మండల అధ్యక్షులు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఈప్రాంతానికి వన్నె తెచ్చేవిధంగా ఆటలు ఆడటం ఆసక్తిగా నడిచాయని అన్నారు. తన రాజకీయ రంగ ప్రవేశం, క్రీడా పరంగా మొదలై, స్టేట్ బాల్ బ్యాడ్మింటన్ మెడికల్ కాలేజీ అధ్యక్షుడిగా, కేఎంసి కళాశాల వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నాని అద్భుతమైన ప్రతిభతో వ్యవరించానని తన బాల్యం గుర్తు చేసుకున్నారు. 1984 -94 డాక్టర్‌గా సేవా కార్యక్రమాల్లో ఉన్న తనకు నాటి మంత్రిగా వ్యవహరించిన కడియంకు ఎంతైతే ప్రాధాన్యత వరించిందో తనకు ఈరకంగా తగ్గేదెలే అన్నట్లుగా అరుదైన గౌరవం దక్కిందని వర్ణించారు. క్రీడాకారుల నేటి ఓటమి రేపటికి గెలుపుకు నాందిగా భావించాలని అన్నారు. పోటీతత్వంతో కఠోర దీక్ష, ఆత్మవిశ్వాసం ఉంటే ఎదైనా సాధించవచ్చని సూచించారు. క్రీడలు వ్యక్తికి క్రమశిక్షణ నేర్పుతుందని నియోజక వర్గం క్రీడాకారులు, ఎవరితో పోటీ పడిన తగ్గేదేలే అన్నట్లుగా రెండు బహుమతులు ఈ నియోజక వర్గం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువత నేటి పరిస్థితుల్లో నిర్వీర్యం అవుతుందని కార్యోన్ముఖులుగా యువత దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన, వాణిజ్య పంటలు గల ప్రాంతం మల్కాపూర్ అని వివరించారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ప్రజా నాయకుడిగా మరోమారు విజయకేతనం ఎగురేయడం ఖాయమని నియోజక వర్గ కో ఆర్డినేటర్ మనోజ్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ బాబు, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, పీఆర్ఓ మహేందర్ రెడ్డి, ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచులు కొంగరి రవి, కందుల రఘుపతి, సాంస్కృతిక రాష్ట్ర నాయకులు ఎడవెల్లి విజయ, వెన్నం మాధవరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కలకోల పోచయ్య, డైరెక్టర్లు రంగు హరీష్, యూత్ నాయకులు రవి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాల దిశగా కృషి చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు


పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తమ ఫలితాల దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం, ఉత్తమ ఫలితాల సాధన కోసం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ... గిరిజన జిల్లా ములుగులో చాలామంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధికంగా చదువుతున్నారని అన్నారు. 2022 -23 వార్షిక పరీక్షల్లో ములుగు జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేట్లు సన్నద్ధం చేయాలని కోరారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం అన్ని పాఠశాల యాజమాన్య కమిటీ ఎకౌంట్లో డబ్బులు జమ చేశామన్నారు. పోషకాలతో కూడిన అల్పాహారం విధిగా అందించాలని సూచించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వార్షిక పరీక్షలు సమీపించిన నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పక్కా ప్రణాళికతో విద్యార్థులకు పునఃశ్చరణ చేయాలని సూచించారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి విద్యార్థులకు 6 పేపర్లు మాత్రమే ఉంటాయని, ప్రశ్నా పత్రంపై పట్టు సాధించడం కోసం రెండు సార్లు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అర్షం రాజు, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, దివాకర్, సురేందర్, రాజేష్ మరియు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలోని వెంకన్నగుంట లోని 20వనెంబర్ రేషన్ షాపును గురువారం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చంపక్‌హిల్స్ లోని ఎల్ఎస్ పాయింట్ ను పరిశీలించారు. రేషన్ షాపు తనిఖీ సందర్భంగా పంపిణీదారులకు అందించే వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఐరిస్, బయోమెట్రిక్, ద్వారా మాత్రమే బియ్యం పంపిణీ చేయా లని రేషన్ షాపులో మౌలిక వసతులు అన్ని కల్పించాలని అన్నారు. బియ్యం మూమెంట్‌ను సరిగా చేయాలని ఎక్కడా డివియేషన్ రానివ్వొద్దని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలైన రేషన్ షాపు డీలర్ భాగ్యలక్ష్మి, అదనపు కలెక్టర్‌ను ఫోటో కోసం కోరగా ఆయనే స్వయంగా కింద కూర్చుని ఫోటో దిగడం విశేషం. ఆయన వెంట డీసీఎస్ఓ ఎం రోజా రాణి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీలర్ భాగ్యలక్ష్మి ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది, డీటీలు పాల్గొన్నారు.



సిటీ స్కాన్‌ను పునరుద్ధరించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ

స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సిటీ స్కాన్ మెషిన్ ని పునరుద్ధరించాలని డీవైఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో అదనపు కలెక్టంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో సిటీ స్కాన్ మిషన్ రిపేరుకు వచ్చి సంవత్సరాలుగా పనిచేయడం లేదన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. పేద మధ్య తరగతి ప్రజలు ప్రైవేట్ సెంటర్లలో స్కాన్ చేయించుకుంటే ఆర్థిక భారం పడుతోందన్నారు. ఇప్పటికైనా వైద్య అధికారులు స్పందించి సిటీ స్కాన్ మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ సోషియాల్ మీడియా జిల్లా కన్వీనర్ భాషపాక విష్ణు, జనగామ పట్టణ అధ్యక్షులు వలబోజు కళ్యాణ్, కార్యదర్శి మారేడి వినోద్, జిల్లా నాయకులు కోయల్కర్ సాయి, పంతుల సురేష్, శివ, తేజవత సురేష్ నాయక్, తేజవత్ గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అపరభగీరథుడు సీఎం కేసీఆర్


- జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

అపరభగీరథుడు సీఎం కేసీఆర్ సంకల్పబలంతో గోదావరి దిశను మార్చి ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ పథకం అమలు చేయడమే గాక, రైతు పండించే ప్రతీ ఎకరాకు సాగునీరందించే ప్రయత్నం గొప్ప విశేషమని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. గురువారం ధర్మసాగర్ రిజర్వాయర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్ కి నీటిని పంపింగ్ చేయుటలో భాగంగా స్టార్ట్ బటన్ నొక్కి మోటార్లను ప్రారంభించిన మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, సర్పంచ్ మారేపల్లి తిరుమల, క్రిష్ణా మోహన్ రెడ్డి, ఎంపిటిసి మారేపల్లి లలితా, శ్యాం రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత కరెంటును అందిస్తున్నారని, రైతుల శ్రేయస్సు కోసం రైతుబీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, నాయకులు వెంకట స్వామి, రమేష్, సాయి, అశోక్, దయాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌ఘడ్ సీఎంను కలిసిన సతీష్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా గురువారం డివిజన్ కేంద్రానికి చెందిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ పరిరక్షణే యూటీఎఫ్ ఎజెండా

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యూటీఎఫ్ ప్రధాన ఎజెండా అని ఆ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను సందర్శించారు. మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్, అధ్యాపక సంఘాలు బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాణిక్ రెడ్డి 40 సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. అతన్ని శాసనమండలికి పంపిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ అమలుకు కారణమైన పీఎఫ్ ఆర్డిఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు. విద్యను ప్రైవేటు కార్పొరేట్ పరం చేసేలా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పండిట్ పీఈటీ ఉన్నతీకరణ సంబంధించి కోర్టులో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకొని త్వరలో పదోన్నతులు బదిలీల ప్రక్రియను పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. జనగామ జిల్లా కార్యదర్శి కే సుధీర్‌రెడ్డి గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ పుట్ట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జీఎం కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సీకేఎస్-సీఐటీయూ) ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. మధు, ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎన్నో ఏళ్లగా సీఎం పిఎఫ్ లెక్కలు తెలవక సతమతమౌతున్నారని వారికి వెంటనే సిఎంపిఎఫ్ చిట్టీలు, అప్డేటెడ్ పాస్ బుక్కులు ఇవ్వాలని, వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలవక అయోమయం, అప్పుల పాలవుతున్న కార్మికులకు ప్రతి నెల ఏడో తారీఖు లోపు జీతం చిట్టి లతో సహా వేతనాలు చెల్లించాలని, ఏప్రిల్ 2021 నుండి రావాల్సిన పెండింగ్ ఎరియర్స్(పాత కాంట్రాక్టు పీరియడ్) చెల్లించాలని, సెప్టెంబర్ 28వ తేదీన జేఏసి ఆధ్వర్యంలో అయిన అగ్రిమెంట్ అమలు చేయాలని, ఖాళీ క్వార్టర్లు, స్థలాలు కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు రాజు, సదానందం, సుధాకర్, మొగిలి, స్వామి, లక్ష్మి, మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.





గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం లోని సూరారం గ్రామంలో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మసుక్ అలీ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులు బాలింతలకుపౌ ష్టికాహారాలతో కూడిన న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కనకదుర, శైలజ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పద్మారవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఐందం పుష్పలత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, హెచ్ఈ స్వామి, ఆర్ఎంపీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



చెల్పూర్ సర్పంచ్‌కు అభినందనలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్‌రావును గురువారం నీతి అయోగ్ టీం సభ్యుడు ఐఎఫ్ఎస్ జాయింట్ సెక్రెటరీ సందీప్, అడిషనల్ కలెక్టర్ దివాకర అభినందించారు. గురువారం చెల్పూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనాలు, అంగన్‌వాడీ కేంద్రం, రైతు వేదిక భవనం, జెడ్పీఎస్ఎస్ పాఠశాలను నీతి అయోగ టీం సభ్యులతో కలిసి అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి నీతి అయోగ్ టీంకు అడిషనల్ కలెక్టర్ వివరించారు. ఈ క్రమంలో వాటిని పరిశీలించిన అనంతరం సర్పంచ్ నడిపల్లి మధుసూదన్‌రావును అభినందించారు. గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పి పురుషోత్తం, ఎంపీడీవో అరుంధతి, ఏపీఎం ధర్మేంద్ర, పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, సీసీలు బాబా, శకుంతల, హిమాం, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను విద్యాశాఖ అధికారి పరిశీలన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు అందరూ మంచి గ్రేడ్ సాధించేలా చూడాలన్నారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వాహనాలు సీజ్ చేస్తాం : తహసీల్దార్ రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

జేసీబీలు, ట్రాక్టర్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా మొరం, ఇసుక మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని తాహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జేసీబీలు, ట్రాక్టర్ యాజమాన్యంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిలో ఉన్న మట్టి ఇసుక మొరంను అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేసి ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. పట్టాదారు భూములలో ఇసుక మొరం తరలించే ముందు రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అధికారుల సమక్షంలోనే తరలింపు కార్యక్రమం నిర్వహించాలని వ్యాపారానికి వినియోగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



'వ్యక్తిగత శుభ్రతపై శ్రద్ధ వహించాలి'

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థినిలు, కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల పోషణ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కేర్ ఇండియా ములుగు జిల్లా కోఆర్డినేటర్ విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం టాటా ప్రాజెక్ట్ వారి సహకారంతో కేర్ ఇండియా వారు నిర్వహించిన, కిశోర బాలికల ఆరోగ్య పోషణ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రచురించిన నాలుగు సూత్రాల పుస్తకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ విజయ్ మాట్లాడుతూ 10 నుండి 19 సంవత్సరాల బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని, దీనని అరికట్టేందుకు ఐఎఫ్ఏ టాబ్లెట్లు ప్రతివారం తీసుకోవాలని తెలిపారు. నులిపురుగుల నివారణ కోసం, ప్రతి ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ టాబ్లెట్ తీసుకోవాలని అన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని, బాలికలు తప్పకుండా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా, తాడ్వాయి కేర్ ఇండియా నర్స్ మెంటర్ ఉష, హెల్త్ సూపరవైజర్ లక్ష్మి, ఏఎన్ఎం మంగ, విద్యార్థినిలు, కేర్ ఇండియా సంస్థ మండల కోఆర్డినేటర్స్ బండారి అనిల్, గిరాబోయిన కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ లైన్ ప్రారంభం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నూతన విద్యుత్ లైను ఏర్పాటు చేశారు. గురువారం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన విద్యుత్ లైన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రమ రవీందర్, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ రాజు, విద్యుత్ ఏఈ మణిదీప్, లైన్ మెన్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌తో లాభాలు

- కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ సందీప్ ఐఎఫ్ఎస్

నవతెలంగాణ-గణపురం





మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌తో మహిళలు అభివృద్ధి చెందుతారని కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ సందీప్ ఐఎఫ్ఎస్ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ప్రాసెసింగ్ యూనిట్‌తో పాటు పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, అంగన్‌వాడీ కేంద్రం. మండల కేంద్రం లోని మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన పనులు, ఆసుపత్రిని అడిషనల్ కలెక్టర్ దివాకరతో కలిసి పరిశీలించారు. మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌తో చిరుధాన్యాలతో వంటకాలు. పాత పంటల ఆహారం, రేపటి తరం కోసం బలమైన ఆహారం తయారు చేసుకోవచ్చని అడిషనల్ కలెక్టర్ దివాకర తెలిపారు ఈ యూనిట్ ద్వారా తయారు చేసిన బలమైన ఆహారం అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయనున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, మన ఊరు మనబడిలో మరుగుదొడ్లు, పాఠశాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో డిజిటల్ క్లాసుల గురించి వివరించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం. సర్పంచ్ నడపెల్లి మధుసూదన్‌రావు, నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీడీవో అరుంధతి, ఏపిఎం ధర్మేంద్ర, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, ఎంఈఓ సురేందర్, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీలు

నవతెలంగాణ- టేకుమట్ల



మండలంలోని 24 గ్రామపంచాయతీలో గత సంవత్సరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీల ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు అదనపు డీఆర్‌డీఓ అవినాష్ తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీల ప్రజావేదికలో మొదటిరోజు గుమ్మడవల్లి, రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, ఆసిరెడ్డిపల్లి, గ్రామాలలో నిర్వహించిన ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ పనుల్లో జరిగిన అభివృద్ధి గురించి నివేదిక సమర్పించారు. మిగతా గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనుల గురించి, అవకతవకల గురించి, రెండవ రోజు పూర్తి సమాచారం ఇస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, విజిలెన్స్ అధికారిని రుబీనా బేగం, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్ సింగ్, జిల్లా అంబుడ్స్ మెన్ శ్రీనివాస్, ఎంపీడీవో అనిత, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో మాధవి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి నర్సయ్య, డిఆర్పి, ఈసీ రాము, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జీపీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

- ఘనంగా క్రీడా దినోత్సవం, కళాశాల వార్షికోత్సవం, ఫేర్‌వెల్ పార్టీ

నవతెలంగాణ-మహాదేవపూర్



పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా దినోత్సవం, కళాశాల వార్షికోత్సవం, ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వార్షిక నివేదికను లెక్చరర్ సమ్మయ్య చదివి వినిపించారు. తరగని విజ్ఞాన గనుల నిధిగా మహాదేవపూర్ కళాశాల 1992లో ప్రారంభమై 32సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులకు సేవలు అందిస్తుందని, 2009లో ఓకేషనల్ కోర్స్ ప్రవేశపెట్టి, 5276 మంది విద్యార్థులను అందించిందన్నారు. జిల్లాలోనే కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టడానికి అవిరాళంగా కృషి చేస్తూనే ఉన్నామని అన్నారు. కళాశాల అభివృద్ధికి జెడ్పీ చైర్మన్లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ కృషి అభినందనీయమన్నారు. మధ్యాహ్న భోజనం,పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య మాట్లాడుతూ మహాదేవపూర్ ప్రభుత్వ కళాశాలను జిల్లా లోనే అగ్రస్థానంలో నిలబెట్టడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత సంవత్సరం కళాశాల ఫలితాల్లో జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 440 మార్కులకుగాను 428మార్కులు, సీనియర్ ఇంటర్‌లో 911 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రతిభావంతులైన విద్యార్థులుగా రాణించారని అన్నారు. ఇంజినీరింగ్‌లో మూడు సీట్లు,అగ్రికల్చర్ లో 3సీట్లు కళాశాల విద్యార్థులు సాధించారని అన్నారు. క్రమశిక్షణతో చదువుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా రాణించాలని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. నిరుపేదల ఆకలి కష్టాలు తెలిసిన వ్యక్తిగా పుట్ట మధు మధ్యాహ్న భోజనం పెట్టించడం అభినందనీయమని అన్నారు. మహాదేవపూర్ కళాశాల జిల్లాలో ప్రతిభను కనపరిచిన విద్యార్థినికి రూ.20వేలు నగదు ప్రోత్సహకంగా అందజేస్తామని హామీనిచ్చారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజేతగా నిలబడాలని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. పేద విద్యార్థులకు తమ ఆర్థిక సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, యూత్ టౌన్ ప్రసిడెంట్ రెవెల్లి రాజశేఖర్, సీనియర్ మండల నాయకులు మెరుగు శేఖర్, యువజన నాయకులు తోట మనోజ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మ సమ్మిరెడ్డి

నవతెలంగాణ- కాటారం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆందోళన చేపట్టిన ఉద్యమకారుల రాష్ట్ర ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన బొమ్మ సమ్మిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనను నియమించిన రాష్ట్ర చైర్మన్, కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

టియూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ప్రభాకర్ నియామకం

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు ముడితనపెల్లి ప్రభాకర్‌ను నియమిస్తూ టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొతు జ్యోతి రెడ్డి కి ఉద్యమ కారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమ కారులకు ప్రదాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల పన్నెండో తేదీన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కై చలో హైదరాబాద్ కార్యక్రమానికి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సుకు ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దిగుదారుడు రాజకీయాలు చేస్తున్న బీజేపీ

నవతెలంగాణ- కాటారం

బీజేపీ దిగుదారుడు రాజకీయాలు చేస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసు ఇవ్వడంపై గురువారం కాటారం మండల కేంద్రంలోని తన నివాస గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ విచారణ పేరుతో వేధించడం బిజెపి కుట్రలో భాగమేనని అన్నారు. కవితను అరెస్టు చేస్తే తెలంగాణ ఉద్యమ సమయంలో సకల జనులు ఏ విధంగా ఉద్యమించారో అదే విధంగా ఉద్యమం చేయడానికి బీఆర్ఎస్ శ్రేణులు అభిమానులు తయారై ఉన్నారని హెచ్చరించారు. మహిళ దినోత్సవం రోజే ఒక మహిళకు ఈడి నోటీసులు అందించడం మహిళల్ని అగౌరపరచడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మట్టి కరిపిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వందలాది సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి మింగుడు పడక బీఆర్ఎస్ నాయకుల మీద ఈడి సిబిఐ నోటీసులు ఇచ్చి ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కవితను ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నోటీసులు ఇస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కూకుడువేళ్లతో పీకేస్తారని హెచ్చరించారు. ఢిల్లీ కేంద్రంలో జంతర్ మంతర్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని ఆపేందుకు చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలను మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగులగూడెం ఎంపీటీసీ బండం రాజమణి, మాజీ మండల అధ్యక్షులు అర్జయ్య దబ్బేట రాజేష్, లక్ష్మణ్ రెడ్డి, దబ్బేట స్వామి, మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య, మల్లారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు



బియ్యం అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన పుల్లూరి అనసూర్య కుటుంబాన్ని గురువారం పరామర్శించి 25 కేజీల బియ్యంను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీరెల్లి ఎంపీటీసీ ఇర్సవడ్ల భవాని నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ పుల్లూరి అనసూర్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులోనూ తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, బీరెల్లి ఉపసర్పంచ్ వంగరి అనసూర్య సదానందం, బాసాని సురేష్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, రోమన్ బాబు, పుల్లూరి రాజు, లంజపెల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేత

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని కాటాపూర్, బీరెల్లి గ్రామాలలో పుల్లూరి అనసూర్య, బాసాని రామయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గురువారం పరామర్శించారు. కాటాపూర్ లోని పుల్లూరు అనసూయ కుటుంబాన్ని పరామర్శించి రూ.1500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పొదెం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో బాధిత కుటుంబాలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గౌరబోయిన మోహన్‌రావు, వంగరి సదానందం, మాజీ ఎంపీటీసీ దానకర్ నరసింహారావు, లంజపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆశీర్వచనాలు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధి సోలిపురం గ్రామానికి చెందిన సాయిల్ల కనకమ్మ గట్టయ్య కూతురు వివాహం గురువారం జరిగింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగన్మోహన్ మోహన్‌రెడ్డి జిల్లా నాయకులు జొన్నగొని. సుదర్శన్‌గౌడ్, సాయిల రాజు తదితరులు పాల్గొన్నారు.



చల్లా ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో కాటం సుజాత-దేవేందర్ దంపతుల కుమారుడు మనోహర్ రెడ్డి-శ్రావ్య వివాహం గురువారం జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వెంకటచారీ, రాజబాబు, పగడాల నారాయణ, లింగయ్య, దుద్దిల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం శంకరపల్లి గ్రామానికి చెందిన తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే దుద్దిల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిల శీను బాబు గురువారం పరామర్శించారు. తిరుపతి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని, డాక్టర్ల సలహాలు పాటించాలని తెలిపారు. సర్పంచ్ అంగజాల అశోక్, ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్, రాజబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరి బాపుకు పరామర్శ

నవతెలంగాణ- కాటారం

అనారోగ్యంతో బాధపడుతున్న మంథని మున్సిపాలిటీలోని సూరయ్యపల్లికి చెందిన మంథని నియోజకవర్గ నవ తెలంగాణ దినపత్రిక విలేకరి ఆర్ల బాపును కాటారం సింగల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి పరామర్శించారు. కొన్ని రోజుల నుండి ఆర్ల బాపు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలియగానే గురువారం సూరాయపల్లికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.



మీ రక్షణ మా బాధ్యత : సీఐ రంజిత్‌కుమార్

నవతెలంగాణ-ములుగు

మీ రక్షణ మా బాధ్యత అని ములుగు సీఐ రంజిత్‌కుమార్ అన్నారు. ములుగు జిల్లాలోని మహర్షి కాలేజీలో షీ టీం ఆధ్వర్యంలో గురువారం మహిళల భద్రత, రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఐ హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో అమ్మాయిలకి చదువు చాలా ముఖ్యం అన్నారు. ఆధునిక సమాజంలో మారుతున్న పరిస్థితులను బట్టి మనం మారాలని అన్నారు. పోటీతత్వానికి అనుగుణంగానే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ఒక కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులు మారాలంటే చదువుతోనే సాధ్యం అన్నారు. చదువుకున్న మహిళ వల్ల ఇల్లు సమాజం దేశం బాగుపడుతుందని అన్నారు. వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా ఉద్యోగం చేస్తున్నారన్నారు. ఉద్యోగరీత్యా మహిళలు కొన్ని సమయాలలో ఒంటరిగా ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆత్మ రక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. కరాటే వంటి వాటిని నేర్చుకోవాలని అన్నారు. అనంతరం బాలికలకు కరాటే లో మెలకువలు నేర్పించారు. ఆపదలో డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఐ అధ్యక్షులు, చోటకాన్ స్పోర్ట్స్ కరాటే బ్లాక్ బెల్ట్ పసుల రవీందర్, కరాటే క్రాంతి (బ్లాక్ బెల్ట్ సుమన్ చోటా ఖాన్ స్పోర్ట్స్ కరాటే సెక్రెటరీ), రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్నేహలత, మహర్షి కాలేజీ కరస్పాండెంట్ టీ పిచ్చి రెడ్డి , బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్ రజినీకాంత్ పాల్గొన్నారు.

కాటారం ఎంపీడీవోగా శంకర్

నవతెలంగాణ-కాటారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిషత్ అభివద్ధి అధికారిగా మాలోతు శంకర్ నాయక్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం శంకర్ కాటారంలో బాధ్యతలు స్వీకరించారు. మహాదేవపూర్ ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై కాటారంకు శంకర్ నాయక్ వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన పెద్ది ఆంజనేయులు మహా ముత్తారం ఎంపీడీవో గా బదిలీ చేశారు.



మహాదేవపూర్ ఎంపీడీవోగా రవీందర్‌నాథ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ ఎంపీడీఓగా రవీందర్‌నాథ్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వీరు ఇంతకుముందు మహాముత్తారం మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహించారు.ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎం శంకర్‌నాయక్ పూర్వ స్థానం అయిన కాటారం మండలం ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. కాగా గురువారం నూతన ఎంపీడీవోకు చార్జి అప్పజెప్పారు. నూతన ఎంపీడీవోను ఎంపీపీ రాణిబాయ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఎంపీడీవో శంకరనాయక్, పీఆర్ఏఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లి స్వరూపకు ప్రతిష్టాత్మక అవార్డు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మారు మూల సుధూర ప్రాంతమైన బీరెల్లి గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ పాత్రికేయురాలు పొట్లపెల్లి స్వరూపకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన పురస్కార అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత స్వరూపను గురువారం బీరెల్లి ఎంపీటీసీ ఇర్సవడ్ల భవాని నారాయణ బొకే ఇచ్చి సన్మానించారు. ఏజెన్సీలో మారుమూల ప్రాంతంలో ఉండి జర్నలిజంలో అత్యుత్తమ సేవలందిస్తున్నారన్నారు. ప్రస్తుతం స్వరూప ఆంధ్రప్రభ ఢిల్లీ బ్యూరో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల ప్రభుత్వానికి, ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలు అభివద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేవిధంగా జర్నలిజం లో ఎంత గానో కృషి చేసిన స్వరూప సేవలు మరువలేనివని కొనియాడారు. మరెన్నో పురస్కారాలు అందుకోవాలన్నారు.

13న కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ప్రమాణస్వీకార మహోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా నూతనంగా నియమితులైన మహాదేవపూర్ మండలానికి చెందిన మమత మనోహర్, పాలకమండలి సభ్యుల పదవీ ప్రమాణస్వీకార మహోత్సవం మార్చి 13న సాయంత్రం 3గంటలకు జరుగుతుందని నూతన చైర్మన్ పెండ్యాల మమతామనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అధితిగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-జిల్లా యువ నాయకులు జక్కు రాకేశ్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేతో పాటు పలువురు మంత్రులు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహిళలు అణచివేతకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిది : బీఎస్పీ

నవతెలంగాణ- ములుగు



మహిళలు అనిచేతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఎస్‌పీ ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ కుమార్ మాట్లాడారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ పాల్గొని మహిళలను సన్మానించారు.







బాధితుడికి ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన మంద శ్రీనివా స్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడు తూ మ్యాక్స్ కేర్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి గురువారం సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యాన్ని అందించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

ప్రతీ విద్యార్థి విద్యా సామర్థ్యాలను అందిపుచ్చుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆయా మాధ్యమాల్లో విద్యాసామర్థ్యాలను అందిపుచ్చుకుంటూ విద్యనభ్యసించాలని మండలనోడల్ ఆఫీసర్ సజన్‌తేజ అన్నారు. నెక్కొండ మండలంలోని అలంఖానిపేట, నెక్కొండ కాంప్లెక్స్‌పరిధిలోని పాఠశాలలను తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలు వెంకటాపురం, తోపనపల్లి, అలంఖానిపేట, రాములుతండా పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. అభివద్ధి కార్యక్రమం పై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మరింత సాయిలో అభివద్ధి జరగాలనీ ప్రతి విద్యార్థి మార్చి31 నాటికి అన్ని సామార్థ్యాలు సాధించి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పిలు రమేష్, లావణ్యలు పాల్గొన్నారు.

వరికోలులో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-నడికూడ

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తన స్వగ్రామాన్ని మండలంలోని వరికోలు గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతుండడంతో ప్రగతి పథంలో దూసుకెళ్తుంది. గురువారం తన స్వగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ పోచంపల్లి పరిశీలించి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి, మండల వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, టీఆర్ఎస్‌వీ నాయకులు రఘుపతి, గ్రామ కుల సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఉచిత కరెంటు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ ఉచిత కరెంటు ఇవ్వాలని బిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మగ్గం సుమన్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత కరెంటుఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు, ప్రస్తుతం మొహాన్ని చాటేస్తూ దళితులందరూ మీటర్ బిగించుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తూ, అక్రమ కరెంటు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులతో ప్రభుత్వం చాటింపు చేస్తుందన్నారు. రోజు కూలి చేస్తే జీవనం సాగించే దళితులు విద్యుత్ మీటర్లు బిగించి విద్యుత్ చార్జీలు చెల్లించే స్తోమతలో లేరని, ప్రభుత్వాలు గుర్తించి దళితులకు విద్యుత్‌చార్జీలు లేకుండా ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు 101 యూనిట్లు ఉచితంగా ఇస్తామని చెబుతూనే, పరోక్షంగా బిల్లులు వసూలు చేసే విధంగా కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. దళిత సంక్షేమ కోసం పాటుపడుతున్నామని చెబుతున్న ప్రభుత్వం, దళితుల నుండి బిల్లులు వసూలు చేయడానికి మీటర్లు బిగించుకోవాలని విద్యుత్ శాఖకు ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళితులకు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల దళిత వర్గాలను ఏకం చేసుకుని రాజ్యాంగబద్ధంగా ఉద్యమిస్తామని సుమన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూర్

పార్టీ కోసం కష్టపడిపని చేసే కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అక్కంపేటలో రాధారపు నరేష్-మౌనిక దంపతులను ఆశీర్వదించి చల్లా కానుకను అందించారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ నిరంతరం నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసానిచ్చారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఎన్కతాల్ల విజయహంశాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బొల్లబోయిన రాధారవి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రమణ, నాగనబోయిన దేవరాజు, సంజీవరెడ్డి, కడుదుల అనంతరెడ్డి ముల్కనూరి శ్రీనివాస్, వార్డుసభ్యులు రాధారపు వీరభద్రయ్య, వంశీ, గోపు శ్రీనివాస్, కృష్ణజంగం రమేష్, రాజేం దర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక న్యాయమేది ?



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకులాల సామాజికవర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతి రేకిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొం డ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 50శాతం పదవులు బడుగు, బలహీన వర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన ముఖ్య మంత్రి కేసీఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి తమ రాష్ట్రంలో 18 ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 14పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే కేసీఆర్ మాత్రం అగ్రకులాల వారికి అగ్ర తాంబూలం వేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీలలో ఒకరైన గంగాధర్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి, వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్ కుమార్ కు మాత్రం మళ్లీ అవకాశం కల్పించడం వెనుక ఉన్న మతలాబేమిటని వేణుగోపాల్ గౌడ్ ప్రశ్నించారు. జెండాలు మోసి జిందాబాద్ లు కొట్టేది బీసీలయితే.పదవులు మాత్రం అగ్రకులాలకు ఇస్తారా? అనిఆయన ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంభిస్తే బీఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందన్నారు. త్వరలో ప్రకటించే గవర్నర్ కోటాలోనైనా ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

వ్యవసాయ రంగాన్ని రక్షించుకుందాం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ రంగాన్ని రక్షించుకుంటూ దేశాన్ని కాపాడుకోవాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్యలు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని అబ్బనీకుంట రైతుభవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో శ్రీనివాస్ రాజయ్యలు ఈనెల 29న జరిగే జిల్లా కమిటీ సదస్సు జయప్రదం చేయాలని రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ వ్యవసాయ రంగ సంక్షోభానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని అన్నారు. ఈనెల 29న తెలం గాణ రైతుభవన్‌లో జరిగే వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్లు కూరపాటి వెంకటనారాయణ, యాదగిరి హాజరవుతున్నం దున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నేటికీ 75 శాతం మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయరంగాన్ని సంక్షోభంలో నెట్టి కోట్లాదిమందికి ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అంబయ్య, అంశాల రెడ్డి, ఎల్లయ్య, బుచ్చిరెడ్డి, రవీందర్, సుధాకర్, పీరయ్య, సాంబయ్య, రాజిరెడ్డి, బిక్షపతి, రవీందర్ పాల్గొన్నారు.

12న ఇంటర్ గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలలో ఇంటర్మీడియట్ లో ప్రథమ సవత్సరం లో ప్రవేశం పొందడానికి ఈనెల 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకు హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్,మాస్క్,వాటర్ బాటిల్ తీసుకుని తెలంగాణ టీటీడబ్ల్యూఆర్‌సీఓ ఈ బాయ్స్ యాకుబ్‌పుర, చింతల్ బ్రిడ్జి వరంగల్‌కు రావాలనిన్నారు. వివరాలకు 9490 957 296 నెంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

వారం రోజులు మహిళా దినోత్సవ వేడుకలు : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులపాటు మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించ నున్నామని వాటిలో భాగంగా గురువారం పారిశుధ్య కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే తదుపరి కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నేతత్వంలో ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలకు సన్మానం, బీఆర్ఎస్ పార్టీ మహిళావిభాగం ఆధ్వర్యంలో పార్టీ మహిళా నాయకురాళ్ల ప్రత్యేక సమావేశం, మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్, మహిళల ఆర్థిక పరిపుష్టికోసం వీహబ్ ఆధ్వర్యంలో వన్ డే వర్క్‌షాప్, సహకారరంగం, వివిధ రంగాల్లో మహిళ ల అవకాశాలపై నిపుణులతో చర్చాగోష్టి నిర్వహిస్తా రన్నారు.

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : హరగోపాల్ శర్మ

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అపుడే మహిళా సాధికారత సాధించినట్లవుతుందని సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్‌శర్మ అన్నారు.హనుమకొండబాలస ముద్రం శ్రీదేవి ఏషియన్‌మాల్ ప్రాంతంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలోని ధ్యానమందిరంలో చైర్మన్ హరగోపాల్‌శర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న రంగాల్లో విశిష్ట సేవ లందించిన సుమారు 60మందికి షీల్డ్ అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు రాకం సదానందం, వేయిగండ్ల రమేష్,నిమ్మల శ్రీనివాస్, మందిరసిబ్బంది సాయికృష్ణ, రాజు,పద్మజ, సత్కార గ్రహీతలు డాక్టర్ పొడిచెట్టి వరలక్ష్మిశుభోద, బి.రమాదేవి, సాగంటి మంజుల, టి.విజయలక్ష్మి, డాక్టర్ రచ్చ కళ్యాణి, టివి సుజాతకుమారి, స్వప్న మాధురి, వాణీ దేవి ఉన్నారు.

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కేంద్రం కుట్రలు

ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసుల జారీపై ఎమ్మెల్యే పెద్ది ఖండన



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతూ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంఏర్పడిన ఆనతిలోనే 50 ఏళ్లలో లేని అభివృద్ధిని సాధిస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీర్ణించుకుకోలేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాడులను ఉసిగొల్పితుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అడ్డదారిలోనైన అధికారంలోకి వచ్చేందుకు ప్రజాస్వామ్య విలువలను మంటగల్పుతుందని విమర్శించారు.ప్రధాని మోడీ విధానాలు దేశానికి వినాశకరంగా, రైతులకు, సాధారణ ప్రజానీకానికి తీవ్ర నష్టాన్ని కలుగజేసే విధంగా ఉన్నాయని సీఎం కేసీఆర్ దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతున్న క్రమంలో ఈడీ, సీబీఐ దాడులకు పాల్పడుతుందని దుయ్యపట్టారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు ఎమ్మెల్యేల కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి విఫలమైన బీజేపీ ఈడీని చేతిలోకి తీసుకొని అక్రమ కేసులను బనాస్తుందన్నారు. బీజేపీ పాలిత ప్రభుత్వాలపై అనేకఆరోపణలు వచ్చినా ఎలాంటి విచారణలు చేపట్టకుండా బీజేపీ యేతర ప్రభుత్వాలపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతూ ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతుందన్నారు. బీజేపీ ఎన్నికల్లో వాగ్దానాలను పక్కదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలపై బురదజల్లే చర్యలకు పూనుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు ధోరణిని వీడకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ డాక్టర్ బి.గోపి



నవతెలంగాణ-వరంగల్

పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఇంటర్మీడియట్ ,ఎస్ఎస్సి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామని ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 15 నుండి ప్రారంభమై ఏప్రిల్ 14 వరకు కొనసాగుతాయని 27 సెంటర్ల లో విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 13వరకు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. వరంగల్ జిల్లాలో 56 పరీక్ష కేంద్రాల్లో 293 పాఠశాలల నుండి 9728 మంది రెగ్యులర్ అభ్యర్థులలో 5013 మంది బాలురు, 4715 బాలికలు, 27 మంది ప్రవేట్ అభ్యర్థులు హాజర వుతున్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా 11 పరీక్షలకుగాను 6పరీక్షలు మాత్రమే నిర్వహించబడుతాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఏఎన్ఎం కేటాయించి ఓఆర్ఎస్ పాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని డిఎంఅండ్‌హెచ్‌ఓకు, పరీక్ష కేంద్రాన్ని శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిపిఓకు ఆదేశాలు జారీ చేసారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎస్ఎస్‌సీ, 'ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారుల సమన్వయం చాలా అవసరమన్నారు. అలాగే ప్రతి పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వర్కింగ్ కండిషన్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పటిష్ట బందోబస్తు నడుమ చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ ద్వారా ఎక్కువ విద్యార్థులు హాజరయ్యే ప్రదేశాలలో ఎక్కువ బస్సులు నడిపే విధంగా చూడాలని, విద్యుత్‌శాఖ ద్వారా పరీక్షలు జరిగేతేదీలలో విద్యుత్ నిలివి వేయకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్సవ్, జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, అధికారులు పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై పోలీసు కమిషనర్ సీరియస్

మాజీ జెడ్పీటీసీ భర్తపై బాధితుల ఫిర్యాదు - పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు, బెయిల్‌పై విడుదల

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మాజీ జెడ్పీటీసీ భర్త పోతరాజు ప్రభాకర్ భూకబ్జాకు పాల్పడుతున్నట్లు బాదితులు వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను బాధితులు కలిసి తమగోడును వెల్లబుచ్చుకున్నారు. బాధితుల ఫిర్యాదుమేరకు వివిద సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేయాలని నగర పోలీసు కమిషనర్ హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ ఆదేశించారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ మాజీ జడ్పీటీసీ భర్త పోతరాజు ప్రభాకర్‌పై ఐపీసీ 427, 447, 386, 506 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే హసన్‌పర్తి శివారులోని సర్వే నెం.137/బీ లో పోతరాజు మల్లమ్మ పోతరాజు కనకయ్య, పోతరాజు కొమురయ్యలకు చెందిన 2.16 ఎకరాల భూమి ఉంది. ఒక్కొక్కరు తమ వాటా కింద వచ్చిన 32 గుంటల చొప్పున ఉన్నభూమిని 2007లో డాక్యుమెంటు నెం. 7493/2007, 840/2008, 6546/2007 రిజిస్ట్రేషన్ ద్వారా తాడిపత్రి రాజేందర్‌రెడ్డి, బండి కొమురయ్య, మహెందర్‌రెడ్డిలకు విక్రయించినారు. 2007-2008లో కొనుగోలు చేసి వారు మధ్యలో 33 ఫీట్లతో రోడ్లు ఏర్పాటు చేసి 32 నాన్ లేఅవుట్ ప్లాట్లను విక్రయించగా వారి ద్వారా బాదితులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అమ్మిన భూమిపై మాకు ఇంకా హక్కు ఉందంటూ విక్రయదారులలో ఒకరైన పోతరాజు కొమురయ్య కుమారుడు, మాజీ జడ్పీటీసీ భర్తపోతరాజు ప్రభాకర్ జేసీబీతో కందకాలు తీసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు బాధితులు తెలిపారు.

గత 14 సంవత్సరాలుగా హద్దులతో కూడిన బేస్‌మెట్ నిర్మించుకొని ఉన్నట్లు తెలిపారు. కొనుగోలుదారులో ఒకరు ఇంటి అనుమతి తీసుకొని నివాసముంటున్నట్లు తెలిపారు. మిగతా కొంతమంది పన్నులు కూడా కడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎటువంటి ఆధారాలు లేకున్నా అమ్మిన వారిలో ఒకరైన పోతరాజు కొమురయ్య కుమారుడు పోతరాజు ప్రభాకర్ మొఖాపై ఉన్న మాపై గత సంవత్సర కాలంగా (2022 నుండి) గొడవలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు బాధితులు సీపీకి ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో జిల్లా కలెక్టర్‌కి, తహశీల్దార్ హసన్‌పర్తికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ వెంచర్‌లో ఉన్న మాలో కొందరికి పోతరాజు ప్రభాకర్ కోర్టు ద్వారా నోటీసులు పంపించినట్లు బాదితులు గోడు వెల్లబోసుకున్నారు. ఇంకా చాలామందికి నోటీసులు అందలేదు. ఈ సమయంలో మమ్మల్ని వెంచర్లోకి వెళ్లకుండా జేసీబీతో కందకం తీసి రాకపోకలకు అంతరాయం కలిగించడమే కాకుండా ఇది నా భూమి దీనిలోకి ఎవ్వరూ రావద్దు అంటూ, ప్రహరీ గోడ నిర్మిస్తాను అంటూ అవసరమైతే మీ పై అట్రాసిటీ కేసు పెడతాను అని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు బాధితులు సీపీకి విన్నవించారు.

వెంటనే స్పందించిన వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేయాలని ఇన్‌స్పెక్టర్‌రావుల నరేందర్‌ను ఆదేశించడంతో నిందితుడిపై ఐపీసీ 427, 447, 386, 506 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు.

భద్రతతో కూడిన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరాలి

వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్



నవతెలంగాణ-మట్టెవాడ

వాహన దారులు భద్రత కూడిన రవాణా చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా వారివారి గమ్యస్థానాలకు చేరుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ బాబూలాల్ వాహనదారులకు సూచించారు. 52వ జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా పాత సెంట్రల్ జైలు ప్రాంతంలో నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ రంగంలో ఉన్న ఎల్అండ్‌టి సంస్థకు చెందిన 1100 మంది నిర్మాణ రంగ కార్మికులతో కలసి వరంగల్ ఎంజీఎం కూడలి నుండి నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు మహా ర్యాలీని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భద్రతతో కూడిన ప్రయాణం చేయాలని, హెల్మెట్ సీటు బెల్టులు ధరించాలని ప్రజలకు అవగాహన కల్పించేలా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంట్లో నుండి బయటకు వచ్చే సమయంలో వాహనాలను నడిపే విషయంలో రోడ్డు భద్రత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా హెల్మెట్, సీటు బెల్ట్‌లు ధరించక ప్రమాదాల బారిన పడి మరణించిన వారి సంఖ్యఅధికంగా ఉందని వేల కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడ్డారని గుర్తు చేశారు. వాహనాలు నడిపే విషయంలో అశ్రద్ధ చూపకుండా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించి కారులో ప్రయాణించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడప రాదని ట్రాఫిక్ నియమాలను తూచా పాటిస్తూ వారి వారి గమ్యాస్తనలకి చేరుకోవాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎల్అండ్‌టి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ తమిలవనన్,ఎనివిరొన్మెంట్ అండ్ సేఫ్టీ ఇంచార్జి సత్యానారాయణరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ దేవిడ్, ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌కిట్ల పంపిణీ కార్యక్రమం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సెమినార్ హాల్ లో గురువారం సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తూడి విద్యాసాగర్‌రెడ్డి సహకారంతో వరంగల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి విద్యార్థులకు కిట్ల పంపిణీ చేశారు. జిల్లాలోని 13 మండలాల్లో గల 38 పాఠశాలలకు ఒక్కొక పాఠశాలకు సుమారు రూ.3 వేలువిలువగల సైన్స్ మెటీరియల్ అందజేశారు. రిసోర్స్ పర్సన్‌లు పి.సురేష్‌బాబు, ఎస్.సురేష్‌లు సైన్స్ కిట్‌లోని వివిధ అంశాలపై పాఠశాలల ఉపాధ్యా యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ గోపి మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలతో అమూర్తభావనలపై విద్యార్థులకు మంచి అవగాహన కలుగుతుంది.అలాంటి సైన్స్ ప్రయోగపరికరాలను విరాళంగా ప్రభుత్వ పాఠశాలలకు అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కషి చేస్తున్న సూర్యకిర ణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి అభినందనీయం అన్నారు. జిల్లా విద్యా శాఖా ధికారి డి.వాసంతి మాట్లాడుతూ సైన్స్ కిట్స్ ను ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఉపయోగించా లని అన్నారు. ఈ కార్యక్రమంలోసంయుక్త పాలనధి కారి శ్రీవత్స కోట, జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్,ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతిమఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో బుధవారం ప్రారంభించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు గురువారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ క్యాంపును పర్వతగిరి జెడ్పిటిసి బానోత్ సింగులాల్ వైద్యశిబిరానికి హాజరైన ప్రజలతో మాట్లాడారు.ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం కోసం ఉచిత స్క్రీనింగ్ క్యాంపుని నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలందరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్పొరేట్‌స్థాయిలో వైద్యం చేయించుకోవాలి అంటే అధికభారం అవుతుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతిమ ఫౌండేషన్ వారు 3రోజులు క్యాంపు ఏర్పాటు చేయడం సువర్ణ అవకాశమన్నారు.తదుపరి ఆయన వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు, నాయకులు కోరుకొండ రాజు, బీఆర్ఎస్ మండల కోశాధికారి దబ్బెట నరేష్, తెలంగాణ ఉద్యమకారుడు గరుగురాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ ఫెడరేషన్ పత్రికా సం పాదకుడు అజయ్‌బాబు అన్నా రు. నగరంలోని రంగశాయిపేటలో గురువారం ప్రగతిశీల మహిళాసంఘం జిల్లా నాయకురాలు బందేల చంద్రకళ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు హాజరైన అజయ్‌బాబు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దోపిడి పీడనకు వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైద్య విద్యార్థి ప్రీతిమృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేల్లి కృష్ణ, రాచర్ల బాలరాజు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోమల, అరుణ్, జ్యోతి, పద్మ, ఐలయ్య, లక్ష్మీ, వరలక్ష్మిలు పాల్గొన్నారు.

ఎన్‌వైకే వాలంటీర్లకు దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ సర్వీసు విభాగం నెహ్రూ యువజన కేంద్రం వాలంటీర్ల దరఖాస్తు కొరకు వరంగల్, హన్మకొండ,జనగాం,మహబుబాబాద్, ములుగు,భూపాలపల్లి జిల్లాల నుండి ఇటీవల జాతీయ యువజన వాలంటీర్ ల నియామకం కోసం మార్చి 24 వరకు గడువు పెంచడం జరిగిం దని స్వచ్చంద కార్యకర్తలు, యువతి యువకులు 29 ఏళ్ల లోపు ఉన్న వారు గమనించి అధిక సంఖ్యలో ధరఖస్తు చేసుకోవాలి అని జిల్లా యువజన అధికారి అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు

ఏప్రిల్ 25 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు స్కూళ్లలో ఈ నెల 15 నుంచి. ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ క్లాసులు కొనసాగనున్నాయి. 2022-23 విద్య సంవత్సరానికి గాను ఆఖరి పని దినం అయినా ఏప్రిల్ 24 వరకూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఇదే టైమ్ టేబుల్ పాటించాల్సి ఉంటుంది. అయితే, 10 వ తరగతి విద్యార్థుల విషయంలో మాత్రం కొంత మినహాయింపు ఇస్తున్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో వారికి ప్రత్యేక క్లాసులు పెట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకూ వేసవి సెలవులు కొనసాగనున్నాయి. అకడమిక్ ఇయర్ గైడ్ లైన్స్ ప్రకారమే ముందుకు పోతున్నామని వరంగల్ ,కిలా వరంగల్ మండలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వర్తిస్తుందని మండల విద్యాధికారి విజయ్ కుమార్ వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 10 నుంచి 17 వరకూ ఒకటో తరగతి నుంచి 9వ తరగతి స్టూడెంట్లకు సమ్మెటివ్ అసెస్మెంట్-2 వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు.

కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్రం



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడు తుందని పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి విమర్శించారు. మండలంలోని మైలారంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలలో బీఆర్ఎస్ కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని కేంద్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ కుమార్తె కవితకు ఈడి నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఆదాని కంపెనీలో ప్రభుత్వ బ్యాం కులు, ఎల్ఐసి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో కోట్లు పెట్టుబడిపెట్టించి, కార్పొ రేట్ కంపెనీల్లో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకు నేందుకు ఈ అంశం పదేపదే తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్కే సదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరెడ్డి, పసుల ప్రవీణ్, నాయకులు సుమన్, సాంబమూర్తి పాల్గొన్నారు.







సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మహిళ శిశు మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా కేసముద్రంస్టేషన్ జీపీ ఆధ్వర్యంలో సామూహిక సీమం తాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి,బట్టు కవిత, ప్రేమలత, అంగన్వాడీ టీచర్లు రాజమణి, లలిత, జ్యోతి, లలిత, పుష్పాలీల, రమ, కవిత, స్వర్ణలత, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని నర్సా తండా గ్రామపంచాయతీలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుగులోత్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కంటి వెలుగు పథకం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆరోగ్య పరిరక్షణకు నిధుల కొరత లేదు

• ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల ఆరోగ్య సమీరక్షణకు నిధుల కొరత లేదని ఎన్ని లక్షల రూపాయలు ఇవ్వడానికి అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు గురువారం మహబూబాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. మహబూబాబాద్ పట్టణం -16, మహబూబాబాద్ మండలం-16, గూడూర్ మండలం-13, నెల్లికుదుర్ మండలం - 25, కేసముద్రం మండలం - 23, మొత్తం 97 మంది బాధితులకు మంజూరైన ముప్పై ఒక్క లక్షల పదకొండు వేల రూపాయల (31,11,000) చెక్కులను అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలకు ఆదుకోవడం కోసం సిఎం కెసిఆర్ లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని అన్నారు దేశం లో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రము లో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు.



సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

• చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల

నవతెలంగాణ-తొర్రూరు

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని బంజారా నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విమల మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీలు ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. రానున్న రోజుల్లో మహిళలే అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రతీ మహిళ అన్ని రంగాలలో అభివద్ధి చెందడానికి శాయశక్తుల కషి చేయాలన్నారు. మహిళలకు 33 శాతం నుండి 50 శాతం వరకు రిజర్వేషన్ కల్పించేలా సమిష్టిగా కషి చేయాలన్నారు.సమాజంలో ఆడ, మగ అని తారతమ్యం లేకుండా పిల్లలను పెంచాలని చెప్పారు. అక్కడక్కడ ఉన్న అసమానతలను మహిళలు అధిగమించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలో 50 శాతంకు పైగా మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని, వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని మహిళా అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ, న్యూట్రిషన్ కిట్‌తో పాటు వడ్డీలేని రుణాలను ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత జైసింగ్, స్థానిక మహిళలు ఝాన్సీ, రజినీ, కమలి, రాధిక, లక్ష్మీ, సుజాత, బుజ్జి, పద్మ, జీజా తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెద్దవంగర



ఈ నెల 11న టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద నాగారం కేకేఎస్ గార్డెన్స్ లో జరిగే విద్యా సదస్సును జయప్రదం చేయాలని టీపీటీఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి టీపీటీఎఫ్ కషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, విద్యారంగా అభివద్ధి కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ విద్యా సదస్సులో రాజకీయ, ఆర్థిక విధానాలు -భారత దేశ భవిష్యత్తు అనే అంశంపై ఎస్. వేణుగోపాల్, భారతీయ విద్యావిధానం -ప్రస్తుత దొరణులు అనే అంశంపై సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ ప్రసంగిస్తారని తెలిపారు. ప్రగతిశీల భావం కలిగిన సంఘంగా టీపీటీఎఫ్ ప్రభుత్వాలు చేసే విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. విద్యాసదస్సుకు ఉపాధ్యాయులు, విద్యావేతలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, సురేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

• ఆర్డిఓ ఎల్ రమేష్ బాబు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి చెందాలని తొర్రూ ర్ ఆర్డీవో ఎల్ రమేష్ బాబు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యా లయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో సింగారపు కుమార్ లతో కలిసి ఎంపీడీవో సమావేశం మందిరంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సష్టి లేదు , అన్ని మూలాలకు స్త్రీ ఏ ప్రధానమని ఆయన అన్నారు. మహిళలు విద్య ఉద్యోగ ఉపాధ్యాయ రంగాలలో అభివద్ధి చెందినప్పుడు మాత్రమే దేశాభివద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో కార్యాలయ టైపిస్టు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, శోభ, చిత్రాంజలి,ఫీల్డ్ అసిస్టెంట్లు రజిత,పద్మ,ఉమా, సరిత, యాకమ్మ వీఆర్ఏలు నర్మదా, ఉపేంద్ర తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏల సమ్మెను జయప్రదం చేయండి

• సీఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి, మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఎల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 16,17,18 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. గురువారం సిఐటియు ఆఫీసులో వెలిశాల సుధాకర్ అధ్యక్షతన ఐకెపి వివోఏ యూనియన్ జిల్లా స్ట్రగుల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ మహిళల్లో ఆర్థిక చైతన్యం పెంపొందించే క్రమంలో డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు నిర్వహణలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఇంత వెట్టి చాకిరీ చేస్తున్న వివోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తక్షణమే ఐకెపి వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక సంవత్సరమే కాకుండా మహిళల నుండి తీవ్రమైన ఒత్తిడి నెలకుందని వెంటనే అభయహస్తం మొత్తం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనలో భాగంగా జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెలో ఐకెపి విఓఏల తో పాటు డ్వాక్రా గ్రూపు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐకెపి వివోఏ యూనియన్ జిల్లా నాయకులు చింతా మౌనిక, కష్ణవేణి, శ్రీలత పురుషోత్తం, లలిత, సైదులు, శ్రీలత, కళ్యాణ్ శ్రామిక మహిళా జిల్లా కో కన్వీనర్ తోట పుష్ప పాల్గొన్నారు.

మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఎస్సీవర్గీకరణ కోసం మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌కుమార, జిల్లా కార్యదర్శి జల్లే యాకాంబ్రం పిలుపునిచ్చారు. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండెపాక రాజు అధ్యక్షతన విస్తతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్స ఎస్సీ వర్గీకరణ అమలు చేయుట విషయంలో జాప్యం చేస్తున్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరో ఉద్యమానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని వారు మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని దళితున్నే చేస్తానని చెప్పి మాట తప్పి దళితులను మోసం చేయడమే కాకుండా ఈ తెలంగాణ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ఎక్కడ కూడా దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకపోవడమే కాకుండా ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని చెప్పి మోసపూరిత మాటలు మాట్లాడి ప్రభుత్వం విఫలమైందని వారు దుయ్యబట్టారు మరోసారి దళిత బంధు పేరుతో దళితులకు న్యాయం చేస్తామని చెప్పి ఎక్కడ పూర్తిస్థాయిలో దళిత బంధు ద్వారా దళితులకు మేలు చేసింది లేదని చెప్పి వారు ఎద్దేవా చేశారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రతి గ్రామాల లో ఉన్న దళితులకు పార్టీల కతీతంగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి పేద దళితుడికి దళిత బంధు ఇచ్చి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పి, మాట్లాడారు అంతేకాకుండా ఇల్లు లేని ప్రతి దళితుడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని చెప్పి ప్రతి నిరుద్యోగుడికి నిరుద్యోగ భతి ఇచ్చి యువతను ఆదుకోవాలని వారు మాట్లాడారు అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణ విషయంలో కూడా ప్రభుత్వము వెంటనే స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని వారు కోరారు లేని పక్షంలో మందకష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి మాదిగల సిద్ధంగా ఉంటారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బిర్రు యుగంధర్ మాదిగ ,అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జల్లే కరుణాకర్, సంధ పాక జంపయ్య, దైత సారయ్య, కాలెపాక యాకాంబరం ,మునిగే సాయిలు, పోలేపాక రమేష్ ,జల్లే అనిల్, కాలేపాక కలమ్మ ,జల్లా శేఖర్, పోలేపాక రాజు తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలం కేంద్రంలో జరిగిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మతల్లి కరుణతో మండల ప్రజలు క్షేమంగా ఉండాలని కోరారు. అనంతరం ఇనుగుర్తికి చెందిన జి.మహేందర్ మృతిచెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు కిషన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డిఎంపిటిసిలు, సర్పంచులు, మండల, గ్రామ భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

కన్నతల్లిని రోడ్డున పడేసిన ప్రబుద్ధులు

నవతెలంగాణ-బయ్యారం



తల్లి వద్ధాప్య దశలో ఉన్నప్పుడు ఏ అండా లేక రోడ్డున పడి బిక్షాటన చేసి కడుపు నింపుకునే హదయ విధారక సంఘ టన మండలంలో చోటుచేసు కుంది. బాధిత వద్ధాప్యా రాలు ఇస్లావత్ జాంకీ గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని జగ్నాతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ చంద్రు, జాంకీల దంపతులకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు సంతానం. పెద్ద కొడుకు ఇస్లావత్ శంకర్, చిన్న కొడుకు ఇస్లావత్ భీమ్లా, చంద్రు బ్రతికున్నప్పుడే కడుపున పుట్టిన పిల్లలు తమను వద్ధాప్యంలో చూసుకుంటారనే నమ్మకంతో ఉన్న ఎకరం భూమిని కొడుకుల పేరు మీదకు మార్పించారు. తండ్రి మరణాంతరం వయసు మీరిన తల్లి జాంకీ కొడుకులకు కోడళ్లకు భారం అయింది. తల్లికి తిండి పెట్టాలంటే తండ్రి రాసిచ్చిన భూమిని వదులుకుంటే బాధ్యత తీసుకుంటామని ఆస్తి మీద దురాశతో కొడుకులు కోడళ్ళు తల్లిని రోడ్డున వదిలేశారు. చేరదీసే దిక్కులేక తల్లి జాంకీ బిక్షమెత్తుకొని కడుపు నింపుకుంటుంది. రోజు రోజుకు వయసు సహకరించకపోవడంతో దయనీయ స్థితిలో బయ్యారం పోలీసులను ఆశ్రయించింది. ఇదే విషయమై కని పెంచిన కొడుకులు పట్టించుకోట్లేదని, కోడళ్ళు, మనువళ్ళు, మనువరాళ్ల కూడా పలకరించిన పాపాన పోలేదని ఆ తల్లి భోరున విలపించింది. గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు తన వేదన చూసి ఇప్పటికైనా తనకు భరోసా కలిపించాలని ఆ తల్లి విన్నవించుకుంది.

ప్రజాపంథాకు మార్గదర్శి రాయల సుభాష్ చంద్రబోస్

నవతెలంగాణ-బయ్యారం

నక్సల్‌బరి పిలుపులో గోదావరి లోయ విప్లవోద్యమ నిర్మాతలలో ఒకరు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ సుదీర్ఘ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన రవన్న (రాయల సుభాష్ చంద్రబోస్) విప్లవ ప్రజాపందాకు మార్గదర్శి అని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం అన్నారు. రవి 7వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద రవన్న చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత విప్లవజ్యంలో ప్రజా పోరాటాల నిర్మాత 49 సంవత్సరాల అజ్ఞాత ప్రతిఘటన ఉద్యమ దళపతిగా రాజకీయ ఆధీనంలో తుపాకీ ఉండాలని ఆచరించి చూపిన అరుదైన విప్లవ ఆణిముత్యం రవన్న అన్నారు. రవన్న చూపిన ప్రజాపందా మార్గంలోనే అశేష ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని సంఘంలో నిర్మాణం చేసి ఉద్యమాలకు సన్నద్ధం చేయాలని అన్నారు. దేశంలో ఆయన పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం 73 ఏళ్ల తర్వాత రాజ్యాంగం ఆమోదించిన కొద్దిపాటి హక్కులు కూడా ప్రశ్నార్థకంగా మారాయని నిరుద్యోగం పేదరికం అసమానత్వం సకల రంగాల్లో సంక్షోభాలు పెరుగుతున్నాయని అన్నారు. మరోపక్క మత ఉన్మాదం మతవిద్వేశం కట్టలు తెంచుకొని ప్రజల స్వైర విహారం చేస్తుందని, స్వేచ్ఛ మీద భావ ప్రకటన మీద ఆంక్షలు విధించడం స్వతంత్ర ఉద్యమం రూపొందించుకున్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాద నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్న పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పందా బయ్యారం సంయుక్త మండల కమిటీ సభ్యులు పూజల లచ్చయ్య, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య, భక్తుల ధనంజయ, ఎస్కే జానీ, బత్తుల కష్ణ, జల్లి వెంకన్న, వాసంశెట్టి అప్పయ్య గుట్టయ్య, రమేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : భారతదేశంలో పేదవాడి కష్టాలు తొలగాలని, దోపిడీ, వివక్షత పోవాలని పోరాడిన లిరాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద కేసముద్రం సంయుక్త మండలా కార్యదర్శి భాస్కర్ రెడ్డి అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి అజ్ఞాత సూర్యుడు అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆయన వర్ధంతి సభ పోస్టర్ను విడుదల చేశారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ 130 కోట్ల మంది జనాభా గలిగిన భారతదేశంలో సంపదంత పిడికెడు మంది పెట్టుబడిదారులు అనుభవిస్తుంటే కోటానుకోట్ల మంది పేదరికం దారిద్రం ఆకలి చావులకు గురి అవుతున్నారని దీనికి వ్యతిరేకంగా భారతదేశంలో విప్లవకారుల నాయకత్వంలో వర్గ పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నతనం నుండి విప్లవ రాజకీయాలను ప్రచారం చేస్తూ 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో కషి చేశాడని కొనియాడారు.అచ్చేదిన్ మోడీ, బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ దేశాన్ని, రాష్ట్రాన్ని దోపిడిదారుల పాలు చేశారన్నారు. కోటానుకోట్ల మంది పీడిత ప్రజలు వర్గ పోరాటాలు నిర్వహిస్తూ నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేస్తే పేదల బ్రతుకులు మెరుగైతాయనే విషయాన్ని రాయల సుభాష్ చంద్రబోస్ అనేక రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా ఆచరణ ద్వారా ప్రజలకు బోధించాలని అన్నారు.ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూములు పేదలు గుండుకొని సంతోషంగా జీవిస్తున్నారని, వేలాదిమంది కార్మికులు ఉద్యోగ ఉపాధి మార్గంలో ప్రయాణిస్తూ నిత్యం పోరాడుతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగాన్నినిరివిర్యం చేస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజాస్వానికి పరిపాలన సాగిస్తూ ప్రజా ఉద్యమాలపై ప్రజాసంఘాలపై తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాడని ఇచ్చిన హామీలు మార్చాడనిమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పురోగమించడమే రాయల సుభాష్ చంద్రబోస్‌కు మన అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మౌలానా, సుధాకర్ వెంకన్న బాలు పాల్గొన్నారు.

తొర్రూరు : భారతదేశంలో పేదవాడి కష్టాలు తొలగాలని, దోపిడీ,వివక్షత పోవాలని పోరాడిన రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని సిపిఐ (ఎంఎల్) ప్రజాపదా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి, అజ్ఞాత సూర్యుడు, అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం తొర్రూర్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ 130 కోట్ల మంది జనాభా గలిగిన భారతదేశంలో సంపదంత పిడికెడు మంది పెట్టుబడిదారులు అనుభవిస్తుంటే కోటానుకోట్ల మంది పేదరికం, దారిద్రం, ఆకలి చావులకు గురి అవుతున్నారని దీనికి వ్యతిరేకంగా భారతదేశంలో విప్లవకారుల నాయకత్వంలో వర్గ పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నతనం నుండి విప్లవ రాజకీయాలను ప్రచారం చేస్తూ 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో కృషి చేశాడని కొనియాడారు. అచ్చేదిన్ మోడీ,బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ దేశాన్ని,రాష్ట్రాన్ని దోపిడిదారుల పాలు చేశారని అన్నారు.కోటానుకోట్ల మంది పీడిత ప్రజలు వర్గ పోరాటాలు నిర్వహిస్తూ నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేస్తే పేదల బ్రతుకులు మెరుగైతాయనే విషయాన్ని రాయల



సుభాష్ చంద్రబోస్ అనేక రచనల ద్వారా, ఉపన్యాసాల ద్వారా, ఆచరణ ద్వారా ప్రజలకు బోధించారు అని అన్నారు.ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , వేలాదిమంది కార్మికులు ఉద్యోగ ఉపాధి మార్గంలో ప్రయాణిస్తూ నిత్యం పోరాడు తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగాన్నినిరివిర్యం చేస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి, టిఆర్ఎస్ ల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాయుద్ధ పందాలో పురోగమించడమే రాయల సుభాష్ చంద్రబోస్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఐ (ఎంఎల్)ప్రజాపంద తోరూర్ డివిజన్ నాయకులు ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ భారతదేశంలో విప్లవకారుల నాయకత్వంలో సాగిన ఎన్నో పోరాటాలవల్ల పేద ప్రజలు హక్కు లను అనుభవిస్తు న్నారని నేటి ప్రజలు వారి నాయ కత్వంలో నడవక పోతే ఫాసిస్టు రాజ్యం వచ్చే ప్రమా దం ఉందని అన్నారు. అవగాహన కోసం రేపు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు బాలు, పుల్లయ్య, బాలు, సైదులు, సురేష్, సింగ్, వెంకన్న, లాలు, శ్రీను పాల్గొన్నారు.

మహిళలు మరింత ఉన్నతంగా ఎదగాలి

ఎంపీపీ రాజేశ్వరి

నవతెలంగాణ-పెద్దవంగర



నేటి పోటీ ప్రపంచంలో మహిళలు మరింత ఉన్నతంగా ఎదగాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల రైతు వేదికలో కొనసాగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని పరిశీలించి, గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, వారికి వివిధ అంశాల్లో ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ పదువుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్‌ను కల్పించిందన్నారు. దీంతో మహిళలు ప్రజాసేవలోనూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. అందివస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నారని అన్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, యువతకు భరోసా కల్పిస్తున్నారని వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా కుట్టు శిక్షణ శిబిరాన్ని ఎంపిక చేసి, మహిళలు ఆర్థికంగా వద్ధి చెందడానికి కృషి చేస్తున్నాడన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఇటీవల నిర్వహించిన మహిళా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని, ఉచిత కంటి పరీక్షలతో పాటుగా, కళ్ళద్దాల పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, ఉప సర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, వైద్యులు ఝాన్సీ, కౌషిలా, ఏఈఓ మానస, సీసీ సుధాకర్, నాయకులు రాపోలు సుదర్శన్, రాపోలు సోమలక్ష్మి, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, గుంటుక అంజయ్య, సీసీలు మమత, యాసరపు వీరాస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ ఆకుతోట జ్యోతి, గీత, ట్రైనర్ తగురు శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఫేర్‌వెల్‌డే కు ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని వారం రోజుల్లో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలను భయాన్ని విడి ఉల్లాసంగా ఉత్సాహంగా, పరీక్షలను రాసి ఉన్నత ఫలితాలను సాధించి తమ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమాజంలో మంచి పౌరుడుగా గుర్తింపు తెచ్చుకోవాల న్నారు.. విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ప్రభుత్వం విశేష కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆద్యంతం ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MAHABUBABAD.
O.S. 31/2023

Between:
1. Anuradha Dinesh Joshi
2. Manisha Tiwari
3. Avimeni Santoshini
4. Jyothi Rupesh Joshi
...Plaintiffs

AND

1. The State of Telangana, rep. by District Collector, Mahabubabad.
2. The Tahsildar, Mahabubabad Mandal & District.
3. The Commissioner, Mahabubabad Municipality, Mahabubabad.
4. To whom so ever it may concern
...Defendants

NOTICE

The above named petitioners filed the above suit for declaration with regard to issuance of Legal Heir certificate of deceased Asopa Jugal Kishore and Asopa Jamuna Bai. If any body is having any objections for issuance of legal heir certificate infavour of the plaintiffs, may appear either personally or through an advocate on 29-03-2023 at 10:30 A.M. before the Honourable Court with your objections. Otherwise it is deemed that nobody is having objection and the Honourable court will proceed further in the matter.

// By order of the court //
B. RAVINDRA GUPTA,
ADVOCATE
MAHABUBABAD

IN THE COURT OF THE I - ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 1344 OF 2021

Between :
Singarapu Jampaiah ...Plaintiff
And
Kondoju Kotilinga Chary and Another ...Defendants

To,
Def No 1 : Kondoju Kotilinga Chary S/o Veeraiah Aged 45 , years, Occu: House work
Def No 2 : Kondoju Vandana W/o Kondoju Kotilinga Chary , Age 41 years, Occu:House hold.
Both are residing presently at R/o. H.N.o19, 4th Floor, Block No.10, Kaukar Darga, Kaukar village, Bharatnagar babu buildings, Alwal Malkajgiri Mandal of Medchal District And R/o H.N.o: 1-1, Dharmapuram village Dharmasagar Mandal of Hanamkonda District.

NOTICE

Please take notice that the above named Plaintiff has filed the above suit against both of you the defendants for recovery of money .The Hon'ble Court send summons both of you through Court and R.P.A.D , but both of you have failed to receive the same. The Hon'ble court is ordered substitute of service of summons through publication .The above said case is posted on 28-03-2023 for your appearance. Hence both of you appear before the Hon'ble court on 28-03-2023 at about 10.30. Am. Through an advocate or in person without fail. Otherwise the matter will be decided as set exparte in your absence.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
SHESHABUSHAN RAO.B.V
ADVOCATE
FLAT No.301, H.N.o 2-5-827
K.L.N.Reddy colony,Hanamkonda
Mandal and District,Hanamkonda
Mobile No.9502525026

మృతురాలి కుటుంబానికి ఆర్ఎంపీల చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామ ఆర్ఎంపి వైద్యుడు గడల ప్రశాంత్ తల్లి రమాదేవి (52) అనారోగ్యంతో మతి చెందారు. మతురాలి కుటుంబ సభ్యులను నడికూడ గ్రామీణ వైద్యుల మండల అధ్యక్ష కార్యదర్శులు అలాగే వైద్య మిత్రులు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామీణ వైద్యుల సంఘం నుండి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల కుటుంబాలకు గ్రామీణ వైద్యుల సంఘం భరోసాగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షులు పాశికంటి రమేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్, అలాగే అలాగే స్థానిక ఆర్ఎంపి వైద్యుడు గడ్డం సదానందం, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్

శుక్రవారం 10 మార్చి 2023





ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ఐనవోలు విద్యార్థి



నవతెలంగాణ-ఐనవోలు

2022-23 సంవత్సరానికి గాను నిర్వహించబడిన ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షయందు ఐనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి రాయపురం అశోక్ తేజ స్కాలర్షిప్ నకు ఎంపికైనాడు. విద్యార్థి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బందము, ఎస్ఎంఎస్సీ చైర్మన్, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

కాజీపేట సీఐ మహేందర్‌రెడ్డి బదిలీ

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న గట్ల మహేందర్ రెడ్డి గురువారం బదిలీ అయ్యారు. మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 21 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయగా కాజీపేట సిఐ గట్ల మహేందర్‌రెడ్డిని కాజీపేట నుండి మందమర్రి సర్కిల్‌కు బదిలీ చేసారు.

మాణిక్‌రావును కలిసిన అయూబ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కరీంనగర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ బహిరంగ సభకు హాజరైన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మానిక్‌రావు, ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్‌లను గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పిసిసి కార్యదర్శి మహ్మద్ అయూబ్ మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితులను మాణిక్ రావు ను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మైనారిటీలకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి అజ్మతుల్లా హుసేని పాల్గొన్నారు.

గుడిసెల పోరాటానికి కేవీపీఎస్ పూర్తి మద్దతు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో నిరుపేదలు వేసిన గుడిసెల పోరాటానికి కేవీపీఎస్ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే కే వి పిఎస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు.అలాగే ఈ సంపూర్ణ మద్దతు కార్యక్రమంలో పర్వతగిరి మండలం నుండి కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ పాల్గొన్నారు.

ఇండియన్ స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి ఇండియన్ హైస్కూల్‌లో గురువారం 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరవేన తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్లు చిటికేసి సదాశివుడు, వెనిశెట్టి సురేష్, అజ్మీర రమేష్‌లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యాసంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు డైరెక్టర్ల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పీసాల సాంబశివరావు, బోడకుంట్ల సంధ్యారాణి, రాజుకుమార్, వైస్ ప్రిన్సిపాల్ చింతకింది వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనాల నిర్మాణాలకు భూమి పూజ



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని చిలకమ్మ తండా, కీర్యతండా గ్రామాల్లో మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాన్ని సంబంధిత గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించి ప్రారంభించారు. అనంతరం చిలకమ్మతండా సర్పంచ్‌వెంకన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు గాను ఐటీడీఏ నిధుల ద్వారా రూ.20 లక్షలు మంజూరుకాగా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాలు చేపట్టామని, సంబంధిత ఏఈ సూచనల మేరకు పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంపత్, ఉప సర్పంచ్ ఈర్యా,వార్డు మెంబర్లు శ్రీనివాస్, శంకర్, మంగమ్మ,కవిత,దేవి,పంచాయతీ కార్యదర్శి యుగేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవికి కవిత వెంటనే రాజీనామా చేయాలి

సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చట్టాలు, ప్రజాస్వామ్యం పై నమ్మకం ఉంటే వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని సర్పంచ్ ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు అన్నారు.గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో పర్వతగిరి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అక్రమంగా వేలకోట్లు సంపాదించాలని చూసిన ఎమ్మెల్సీ కవితకి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,పౌరుషాన్ని మద్యం కుంభకోణానికి చిత్రీకరించడం ఏంటని మండిపడ్డారు. అవినీతి అక్రమాలతో కూరుకుపోయిన కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఇట్టి విషయాన్ని వెంటనే తెలంగాణ సమాజం గమనించాలని సూచించారు.లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వలన దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పరువు, ప్రతిష్టలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో చిమ్మని దేవరాజ్, బయ్యా కుమారస్వామి, బయ్యా తిరుపతి, పరికిరాలవాసు, అలవాల రవి,బరుపట్ల కిరీట్టి, వెంకటేశ్వర్లు, రమేష్, బరుపట్ల అయోధ్య,రాజు, గుండెబోయిన శ్యామ్, వార్డు సభ్యులు జైపాల్ రె డ్డి, కడబోయిన రవియాదవ్, ప్రసాద్, లక్ష్మణ్, తనుగుల సందీప్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు రాయపర్తి అంగడి వేలం

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి గురువారం సేవలు అందిస్తున్న రాయపర్తి అంగడివేలం పాటను నేడు స్థానిక గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నట్లు గురువారం గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య తెలిపారు. వేలంలో పాల్గొనే వారు, వారి కుటుంబ సభ్యులు కానీ గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ లేకుండా చూసుకోవాలన్నారు. అంగడి రహదారి, తైబజారు వేలంపాట పాడుటకు రూ.50వేలు డిపాజిట్ చేయవలసిందిగా వివరించారు. వేలంపాటలో డిపాజిట్ ధరలు మాత్రమే పాల్గొనాలని వేయి రూపాయలు మించకుండా పాటను కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రతి గురువారం జరిగే అంగడి వేలంపాటను ఆశావాహులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్, కరోబార్ మల్లయ్య,తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన టిప్పర్-తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం నుండి సీతంపేట వెళ్లే రహదారి మార్గంలో ప్రమాదవశాత్తు వెనుక నుంచి టిప్పర్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం నుండి కొత్తపేట వైపు వెళున్న టిప్పర్ వెనుకకు రివర్స్ తీసే క్రమంలో డ్రైవర్ వెనుక వైపు ఉన్న విద్యుత్ స్తంభాన్ని గమనించకపోవడంతో ప్రమాదవశాత్తు టిప్పర్ ఢీకొని విద్యుత్ స్తంభం రెండుముక్కలైంది.దీంతో విద్యుత్ వైర్లు తెగి పడి వాహనదారులకు, స్థానిక ప్రజలకు పెను ప్రమాదం తప్పింది.వెంటనే స్థానికులు విద్యుత్ ఏఈ మహేందర్ బాబుకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ సిబ్బంది తో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు.టిప్పర్ యజమాని తో మాట్లాడి విరిగిన విద్యుత్ స్తంభం స్థానంలో మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మనఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

మనఊరు-మనబడి పాఠశాలల అభివద్ధి పనులు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి పాఠశాలల అభివద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 360 పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలకు పెయింటింగ్ వర్క్ జరగాలని అదేవిధంగా డ్యూయల్ డేస్కులు కూడా ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అలాగే గ్రీన్‌బోర్డ్స్‌ను కూడా ఫిట్టింగ్ చేయించాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలు అందించాలని ప్రతివారం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పూర్తయిన పాఠశాలలను ప్రారంభింపజేసేందుకు ఆయా నియోజకవర్గ శాసనసభ్యులకు వివరాలు ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆర్ అండ్ బి అధికారి తానేశ్వర్ పంచాయతీరాజ్ అధికారి సురేష్ ఈడబ్ల్యూడీసీ అధికారి అరుణ్‌కుమార్ డీఈలు ఈడిఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు అప్డేట్ చేయించుకోవాలి

2016 కు ముందు ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ మరొకసారి వివరాలను సరిచూసుకొని అప్డేట్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆధార్ అప్డేట్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ఫింగర్‌ప్రింట్ ఉండనందున వారి డేట్ అఫ్ బర్త్ తో తల్లిదండ్రుల ఫింగర్ ప్రింట్స్‌తో ఆధార్‌కార్డు పొందుతారని ఐదు సంవత్సరముల తర్వాత ఆధార్ కార్డును పిల్లలఫింగర్ ప్రింట్‌తో అప్డేట్ చేయించుకోవాలని తెలియజేశారు. ఆసుపత్రులలో పిల్లలు జన్మించినప్పుడే కెసిఆర్ కిట్ మంజూరి లో ట్యాబు ద్వారా పోర్టల్ లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందని అందులోనే ఆధార్ ప్రక్రియ కూడా నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరంల దాటిన పిల్లలను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పిల్లల ఆధార్ కార్డును అప్డేట్ చేయించి స్కూల్స్‌లో ఒకటవ తరగతిలో చేర్పించాలన్నారు. అలాగే ప్రైమరీ పాఠశాలలో విద్యానిభ్యసిస్తున్న పిల్లలఆధార్ రీఅప్డేట్ అయినదా లేదా పరిశీలించుకోవాలన్నారు. ఆధార్ అప్డేట్ పై గ్రామస్థాయిలో విస్తత ప్రచారం చేయాలని మహిళా సంక్షేమ అధికారులకు విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఆధార్ అప్డేట్ ప్రక్రియ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పూర్తి చేసినట్లు చెప్పారు. ఆధార అప్డేట్ పై ప్రజలందరికీ తెలిసే విధంగా పత్రికలలో కేబుల్స్ లో విస్తత ప్రచారం చేయాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఏ ఎస్ పి చెన్నయ్య డిడబ్ల్యుఓ వరలక్ష్మి డిఎంహెచ్వో హరీష్ రాజు ఈడీఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజల కంటి సమస్యలు దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సభ్యులు మహమ్మద్ సర్వర్ లు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో గురువారం వారు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రాల ప్రాధాన్యతను గుర్తించిన సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేసి,కళ్ళద్దాలు,మందులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.కష్ణంరాజు ఉపసర్పంచ్ పీర్యానాయక్, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, కంటి వెలుగు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, నాయకులు బొంద్యాలు,సుందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండలంలోని సూరారం గ్రామ రైతు వేదిక వద్ద కంటి వెలుగు ను కార్యక్రమాన్ని సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, పిట్టల మహేందర్ ,ఎర్రబెల్లి సంపత్ రావు , గుండేటి సతీష్, ప్రహ్లాద రావు, హింగే శివాజీ ,వార్డు సభ్యులు యాకుబ్ పాషా, మేకల రవీందర్, నాయకులు వేముల సమ్మయ్య ,సురేష్. వైద్య అధికారులు ఇస్తార్ అహ్మద్, ఏఎన్ఎం ఆషా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ : నీరుకుళ్ల గ్రామ ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని వినియోగించుకోవాలని ఎంపీవో చేతన్ రెడ్డి కోరారు. బుధవారం రైతువేదికలో కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్ప లీల, పీహెచ్ సి సూపర్ వైజర్ నర్సమ్మ , కార్యదర్శి జితేందర్ రెడ్డి, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

హాల్‌టికెట్‌లు ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-మట్టెవాడ

పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ అన్నారు. శివనగర్ నగర్ లోని తమ్మెరభవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యాలయం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ మిడియట్ చదువు తున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ప్రారంభమైన నేపథ్యంలో కార్పొరేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని, దీని కారణంగా అనేకమంది విద్యార్థులు మా నసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. తక్షణమే ఇలాంటి కళాశాలపైన ప్రభుత్వంచర్యలు తీసుకొని హాల్‌టికెట్స్ ఇచ్చేలా చర్యలు తీ సుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభు త్వం సకాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు ఈ సమస్య ఎదుర్కొంటు న్నారని తక్షణమే ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కళాశాల యాజమాన్యాల కారణంగా పరీక్ష రాయక పోయినా మానసిక ఇబ్బందులకు గురైన ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయం పైన ప్రభుత్వం స్పందించక పో తే ఏఐఎస్ఎఫ్ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల సహకారంతో ఉద్యమం చేపడుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాకేష్, సురేందర్, సందీప్, శివలు పాల్గొన్నారు.

అన్నదాతల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతాంగ సంక్షేమమే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ధర్మసాగర్ మండలంలోని రిజర్వాయర్ నుండి దేవాదుల ప్రాజెక్ట్ ఉత్తర కాల్వ ద్వారా నీటిని ఘనపూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎల్కతుర్తి మండలం ఎంపీపీ మేకల స్వప్నలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వొడితల కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు ఎండకుండా నీరు విడుదల చేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం రైతాంగం కోసం ముఖ్యమంత్రి కే సీ ఆర్ పంటలు ఎండకుండా రిజర్వాయర్ల ద్వారా రైతుల పంట పొలాలకు నిరందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ,సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ,హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు గోడిశాలవినయ్, గౌడ్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గుండేటి సతీష్, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సెంట్రల్ జోన్ డీసీపీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

స్థానిక పోలీస్ స్టేషను సెంట్రల్ జోన్ డిసిపి ఎమ్మే భారీ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆయన పోలీస్ స్టేషన్ లోని రికార్డులన్నీ పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు ఉండే క్వార్టర్స్‌లను, పరిశీలించి వాటి స్థితి గతులను ఉన్నతాధికారులకు పంపిస్తానని హామీఇచ్చారు. ఎల్కతుర్తి పోలీసుల పనితీరును అభినందిస్తూ, ప్రజల్లో మమేకమై, ఇంకా మంచి పేరు తెచ్చు కోవాలని సిఐఎస్ శ్రీనివాస్‌ను సూచించారు. ఆయన వెంట ఎస్సై జక్కుల పరమేష్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

తప్పిపోయిన పిల్లలను అప్పగించిన ఎస్సై



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తల్లిదండ్రుల మీద కోపంతో ఇంటి నుండి పారిపోయిన పిల్లలను ఎస్సై జక్కుల పరమేష్ చెందిన చెందిన వారి తల్లిదండ్రులకు, గురువారం సాయంత్రం అప్పగించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు, ప్రవీణ్ ఎనిమిది సంవత్సరాలు, హుజురాబాద్ కుమారస్వామి ఆరు సంవత్సరాలు, తల్లిదండ్రుల మీద కోపంతో, ఇంటి నుండి పారిపోవడంతో విషయాన్ని తెలుసుకొని, వాహనాలు తనకి చేస్తుండగా, బస్సులో వెళుతూ, పిల్లలు కనిపించారు. వారిని తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో దాస్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గురువారం రోజున హంటర్ రోడ్ లోని శ్రీ అభయం చేయస్వామి, చంద్రమౌళీశ్వర, ధ్వజస్తంభ, నవగ్రహ సహిత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో మొదటి రోజులో భాగంగా ఆల యంలో గోపూజు గణపతి పూజా, అఖండ దీప స్థాపన, పుణ్యాహవచనం. ప్రధాన కలష స్థాపన ఇత్యాది పూజా ది కార్యక్రమము లు వందలాది భక్తుల మధ్య ఘనంగా జరినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ పూజా, విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ని ఆలయ అభివద్ధి కి మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరినారు. వారి అభ్యర్థనను మన్నించిఎమ్మెల్యే ఆలయ అభివద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు మార్త రాజేందర్ కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్ రావు కాలనీ అభివద్ధి కమిటీ జనరల్ సెక్రటర బోయిన పెల్లి దేవేందర్ రావు ఆలయ కమిటీ కార్యదర్శి పిన్నింటి వెంకటేశ్వరరావు ఆలయ కమిటి సభ్యులు కిషన్ రావు కాలని కమిటీ కోశాధికారి ఓమా ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ భద్రయ్య వసంతరావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మాజీ కార్పొరేటర్ శివశంకర్ కూడా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి ఆత్మకూరు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు శాయంపేటలో నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఎట్టకేలకు గురువారం సంబంధిత కాంట్రాక్టర్‌తో పనులను ప్రారంభించారు. ఈ పనులను స్థానిక సర్పంచ్ కందగట్ల రవి ప్రారంభించారు. శాయంపేట మండల కేంద్రం నుండి ఆత్మకూరు మండల కేంద్రం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా, శాయంపేట గ్రామంలో రోడ్డు విస్తరణ పనులలో ఇండ్లు కోల్పోతుండడంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తేనే తాము ఇండ్లు కూల్చి వేసుకుంటామని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. దీంతో శాయంపేటలో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆర్అండ్‌బి అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి ఇండ్లు ఇప్పిస్తామని గ్రామస్తులకు హామీఇచ్చి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కూడా రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న లబ్ధిదారులను గుర్తించి జాబితా తయారు చేశారు. ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ ఇవ్వడంతో స్వచ్ఛందంగా తమ ఇండ్లను కూల్చి వేసుకున్నారు. అయినప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇటీవల సిసి రోడ్డు పనుల ప్రారంభానికి గండ్ర దంపతులు రాగా త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కాలనీవాసులు ఫ్లే కార్డుల తో నిరసన తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధిత కాంట్రాక్టర్ గురువారం రోడ్డు పనులను ప్రారంభించారు. శాయంపేట గ్రామస్తుల చిరకాల కోరిక అతి త్వరలో నెరవేరబోతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులకు రూ 85 లక్షలు మంజూరు చేసి, పనులు ప్రారంభించిన గండ్ర దంపతులకు సర్పంచ్ రవి కతజ్ఞతలు తెలియజేశారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ధర్మసాగర్

రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమమని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.గురువారం ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి గండిరామారం రిజర్వాయర్ వరకు నార్త్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరు రమేష్, కుడా చైర్మన్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాసంగి పంట పొలాలకు నియోజకవర్గంలోని ఒక గుంట భూమి కూడా ఎండకుండా చూస్తామని,దీనికి రైతు లు సంయమనం పాటించాలన్నారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. నియోజకవర్గానికి ధర్మసాగర్ రిజర్వాయర్ కన్నతల్లిలాగా ఉంటూ స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంతాలను కూడా సస్యశ్యామలం చేస్తుందన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ పంపు హౌస్ నుండి 3 మెగా వాట్స్ సామర్థ్యం గల రెండు పంపుల ద్వారా ఘన్పూర్ రిజర్వాయర్‌కు 13.6 మెగా వాట్స్ సామర్థ్యం గల రెండు పంపుల ద్వారా చిల్పూర్ మండలం, రాజవరం రిజర్వాయర్ వద్ద నుండి గార్లగడ్డ తండ గండిరామారం రిజర్వాయర్ వరకు నీటిని వదులుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఇందుకు రైతులు ఓపిక పట్టాలన్నారు. ఈ కార్యక్రమాలకు ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, జెడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేదానాల్ మొహమ్మద్, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాదవ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగేలా రాజు, ఎంపీటీసీ బోర్డు శోభా సోమయ్య,అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధిపై కార్యదర్శులకు శిక్షణ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కన్నారావుపేట గ్రామంలోని రైతు వేదికలో గురువారం ఎంపీవో కూచన ప్రకాష్ పంచాయతీ కార్యదర్శులకు మిషన్ అంత్యోదయ, గ్రామాల సమగ్ర అభివద్ధి ఇతర అంశాలపై ప్రొజెక్టర్ ఉపయోగించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్స్ ఎలా అప్లోడ్ చేయాలి, గ్రామాలలో ఖచ్చితమైన ప్రణాళిక రూపకల్పన, మౌలిక వసతుల కల్పన,జీవనోపాధి,ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పోషకాహారం, మహిళా సాధికారత, ఆర్థిక స్వలంబన, సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాలలో సుపరిపాలన, సామాజిక భద్రత, పచ్చదనం, పరిశుభ్రత, ఆదాయ వ్యయాలు, హెల్త్ మేనేజ్మెంట్ వివిధ అంశాలను ఆన్లైన్ లో ఎలా నమోదు చేయాలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ధర్మేందర్, పద్మనాభ స్వామి, సుధాకర్, శ్రావణ్, వీరస్వామి, సంతోష్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, వేణు, రజిత, జ్యోతి, అఖిల ఇతర గ్రామాల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివద్ధికి ఎల్లవేళలా ముందుంటా



నవతెలంగాణ-నడికూడ

పుట్టిన ఊరు కన్నతల్లి తో సమానమని గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటానని మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. తన స్వగ్రామ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ముందుకు సాగాలన్నారు. యువత సన్మార్గంలో నడుస్తూ తల్లిదండ్రులకు, వారు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పుట్టిన గ్రామ అభివద్ధికి సేవ చేయాలనే దక్పథంతో గతం నుండి ఇప్పటివరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కుర్చీలు, బెంచీలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు అందజేశారు. అలాగే గ్రామపంచాయతీకి కైలారససారథం, అలాగే గ్రామస్తుల శ్రేయస్సుకై గ్రామ రక్షణకు సిసి కెమెరాలు అందజేశారు. గురువారం గ్రామంలో ఉన్న మహిళా కళాబందాలకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం తన సొంత గ్రామానికి అనేక సేవలు చేస్తూ ఆర్థిక సాయం అందిస్తున్న డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డిని గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం, అలాగే కోలాట బందం మహిళలు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి కృతజ్ఞతలు తెలిపారు. మంచి మనసుతో గ్రామ అభివద్ధికి తోడ్పడే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి గ్రామ అభివద్ధికి చేయూతనివ్వాలని కోరారు.

జాతరలో భక్తులు లేక వెలవెల

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని కిట్స్ క్రాసురోడ్డు ఎర్రగట్టు వెంకన్న జాతర గురువారం మూడవ రోజుకు చేరుకుంది. గత జాతరతో పోలిస్తే ఈ జాతరకు భక్తుల తాకిడి పూర్తిగా తగ్గిపోయింది. గత రెండు రోజుల జాతరలో భక్తులు పోయిన జాతర కంటే తక్కువగా వచ్చినట్లు జాతర నిర్వాహకులు చెబుతున్నారు. గత రెండు రోజులతో పోలిస్తే గురువారం కూడా భక్తులు లేక జాతర ప్రాంగణం వెలవెలబోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ పూర్తిగా తగ్గిపోయింది. ధర్మ ధర్శనం క్యూలైన్ కూడా భక్తులు లేకపోవడంతో జాతరకు కల తప్పినట్లైంది. ఓ వైపు భక్తుల సంఖ్య తగ్గడంతో పాటు ప్రముఖుల తాకిడి కూడా లేకపోవడంతో ఆయా పార్టీల నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. అంతేకాకుండా గత జాతర ఆదాయంతో పోలిస్తే ఈ జాతర ఆదాయం శుక్ర, శని రెండు రోజుల మీదే ఆధారపడి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రెండు రోజలలో భక్తుల సంఖ్య పెరిగితే తప్ప జాతరకు పూర్వ వైభవం సంతరించుకునే అవకాశం లేకపోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువయ్యే అవకాశం ఉందని, ఈ సారి తైబజార్ నిర్వాహకులు కూడా నిరుత్సాహంతో కనిపిస్తున్నారు. ఇక ఈ రెండు రోజులు వెంకన్న జాతర ఆ దేవుడి మీదే ఆదారపడి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నూతన వధువు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు వంగ వెంకన్న కుమార్తె శిరీష వివాహం గురువారం వధువు స్వగృహంలో జరుగగా పీఏసీఎస్ మాజీచైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బిల్లా మాట్లాడుతూ ఆప్యా యంగా ఉండే కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం బాధ్యతగా పేర్కొన్నారు. నమ్ముకున్న కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేత కుల సుమతి యాదవ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ లేతకుల మాధవ రెడ్డి, గ్రామ పార్టీ ప్రధా న కార్యదర్శి గుడెల్లీ వెంకన్న, పరుపాటి రవీందర్ రెడ్డి, బండ యాదగిరి, ఈదుల కంటి మహేందర్ రెడ్డి, కోల యాకయ్య, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలుచేయాలి : ఎం.రమణ

నవతెలంగాణ-నెల్లికుదురు

గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కేటీఆర్ ఇచ్చిన హామీలను గౌడ కులస్తులకు తక్షణమే అమలు పరచాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు .కల్లుగీత కార్మిక సంఘం 65 ఏళ్ల ఉద్యమ యాత్ర పిలుపులో భాగంగా నెల్లికుదురు మండలంలోని నర్సింహులగూడెం, బ్రాహ్మణ కొత్తపల్లి, నైనా ల, రాజులకొత్తపల్లి, కాచి కల్లు, రామానుజపురం, మేచరా జుపెల్లి, ఎర్రబెల్లిగూడెం గ్రామంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల రాగిపెల్లి వెంకన్న శీలం సత్యనారాయణ ఆధ్వర్యంలో కేజీకేఎస్ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరి గుట్టలో వేలాది మంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో 25తీర్మానాలు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు.



ఆ తర్వాత మునుగోడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనం లో కేటీఆర్ మాట్లాడుతూ మేము పెట్టిన కొన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ద్విచక్ర వాహనాలు ఇస్తామన్నారు, గీతన్న బందు, గీతన్న భీమా, పది రోజులలో ఎక్స్ గ్రేషియా, సొసైటీలకు లిక్కర్‌షాపులు ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని, వత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వత్తిలో మార్పులు తీసుకురావాలని అన్నారు. 2022-23 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్ కు ఇవ్వాలని తద్వారా సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలుఅమలు చేయాలని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల భూములకు ధరలు విపరీతంగా పెరగడంతో భూ యజమానులు తాటి ఈత చెట్లు తొలగిస్తున్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ 5వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.గౌడ యువతీ యువకులకు ఉపాధి కలిగించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమ పెట్టాలన్నారు.

అమరజీవి బొమ్మగాని ధర్మ బిక్షం, ఎస్సార్ దాట్ల నాయకత్వంలో ఏర్పడ్డ సంఘం అదే పోరాట స్ఫూర్తితో నేటికీ కొనసాగుతుందని అన్నారు.కల్లుగీత కార్మికుల పక్షాన సంఘం నిరంతరం నిస్వార్థంగా కషి చేస్తున్నదని అన్నారు. కష్టజీవుల రాజ్యం స్థాపన కోసం కృషి చేయడమే సర్దార్ సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, కేజీ కేఎస్ మానుకోట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్,రాష్ట్ర సలహాదారులు గునిగంటి మోహన్, నెల్లికుదురు మండల అధ్యక్ష కార్యదర్శులు రాగిపల్లి వెంకటేశ్వర్లు, శీలం సత్యనారాయణ,యాదగిరి, పెరుమాండ్ల చంద్రమౌళి మెరుగు మల్లేశం,గుదె వెంకన్న, పేరుమాండ్ల వెంకన్న మెరుగు సత్యనారాయణ పెద్దగాని నరసయ్య తండ నరసయ్య పెరుమాళ్ళ శంకర్ తాళ్ల వెంకన్న లింగమూర్తి పేరుమాండ్ల సాయిలు రామచంద్రయ్య గుంశావళి బలరాం గట్టు శ్రీను నల్ల వెంకన్న గౌడ్ బత్తిని అనిల్ నల్లమాస సమ్మయ్య పేరుమాల్ల వీరభద్రి పేరుమాండ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జీ ప్రభాకర్‌రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ ద్వారా అందించే సేవలను వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన కార్యదర్శి జిల్లా జడ్జ్ ప్రభాకర్ రావు అన్నారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణంలో గల న్యాయ సేవా అధికార సంస్థ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎలాంటి సమస్యలైనా రాజీమార్గం ద్వారానే పరిష్కరించవచ్చని తెలిపారు. బాధితుల సందేహాలను నివత్తి చేశారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించుటకు కృషి చేయాలని న్యాయవాదులను, పోలీస్‌శాఖ అధికారులను ఆదేశించారు. సెల్‌ఫోన్ వ్యసనాలకు లోనై కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోరాదని సూచించారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని లేనిచో తదుపరి జరిగే పరిణామాలకు తల్లిదండ్రులే బాధ్యులు అవుతారన్నారు. సమాజంలోని



ప్రతి అంశంపై కుటుంబ సభ్యులు చర్చించుకుని విషయ పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నట్లయితే ఎలాంటి అనర్థాలకు అవకాశ ముండదని తెలిపా రు. ఈ సమావేశంలో న్యాయవాదులు సుదర్శన్, శశిరేఖ, రజిని, డిఆర్డిఏ ఏఓ వాణి, జిల్లా ప్రాజెక్టు మేనే జర్లు మునిగాల దయాకర్, అనిత, వర్ధన్నపేట కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఆఫీస్ అసిస్టెంట్లు దేవి, స్రవంతి, మాలిని, ఇల్లంద గ్రామైక్య సంఘాల ప్రతినిధులు జోగుల అనుష, శ్రావణి, తక్కలపల్లి శోభ , స్రవంతి, పద్మ, నజీమా, రమ్య, రమ, పాటు గీసుకొండ పర్వతగిరి మండలాల మహిళలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

ఎంపీపీ వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చిన్నగూడూరు

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలలో లభించే పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. వాటి విలువలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు ఇలాంటి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

21 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 21 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రస్తుతం	పేరు	బదిలీ స్థానం
కాజీపేట	జి.మహేందర్ రెడ్డి	మందమర్రి సర్కిల్
భూపాలపల్లి	సీసీఎస్ వాసుదేవరావు	చెన్నూరు
చెన్నూరు	ప్రవీణ్ కుమార్	శ్రీరాంపూర్ మహిళా పీఎస్
నిజామాబాద్ ఎస్‌బీ	శ్రీహరి	ఖానాపూర్
కొత్తగూడెం డీఎస్పీ	స్వామి	ఖమ్మం1పోలీస్‌స్టేషన్
కొత్తగూడెం 1వ పీఎస్	సత్యనారాయణ	ఖమ్మం 3వ పీఎస్
భూపాలపల్లి	రాజిరెడ్డి	ఖమ్మం రూరల్
కొత్తగూడెం డీసీఆర్బీ	వేణుచందర్	చిట్యాల సర్కిల్
మందమర్రి	ప్రమోదరావు	గోదావరిఖని వన్ టౌన్
వరంగల్ వీఆర్	రమేష్	మహబాద్ రూరల్
మహబాద్ పీసీఆర్	రవి రాజు	వరంగల్ కమిషనరేట్
మహబాద్ రూరల్	రవికుమార్	మహబాద్ పీసీఆర్
రాజన్న సిరిసిల్ల ఎస్‌బీ	సర్వర్	ఐజీపీ కార్యాలయం
గోదావరిఖని వన్ టౌన్	రమేష్ బాబు	రామగుండం ఎస్ బి3
రామగుండం ఐటీ	కర్ణాకర్	రాజన్నసిరిసిల్ల ఎస్‌బీ
వెయిటింగ్	రవీందర్	వరంగల్ కమిషనరేట్
ఖానాపూర్ హవేలీ	రామకష్ణ	ఐజీపీ
ఖమ్మం 1పోలీస్ స్టేషన్	చిట్టిబాబు	ఐజీపీ
ఖమ్మం 3వ స్టేషన్	సర్వయ్య	ఐజీపీ
ఖమ్మం రూరల్	శ్రీనివాసు	ఐజీపీ కార్యాలయం
చిట్యాల	వెంకట్	భూపాలపల్లి సీసీఎస్

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, సర్పంచ్ సురేఖ సురేందర్ అన్నారు గురువారం మండలంలోని కర్కాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని కంటి చూపును తగ్గిన వారిని చైతన్యం పరచాలని సీఎం కేసీఆర్ ఆలోచన నుండి పుట్టింది కంటి వెలుగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య డాక్టర్ దివ్య ఉపసర్పంచి పసులాది వెంకన్న ,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇంతల రాజలింగం, రైతు సమితి అధ్యక్షులు ఎర్ర రామలింగం, మాజీ సర్పంచ్ నిమ్మల ఐలయ్య, గ్రామ కార్యదర్శి శేఖర్, ఏఎన్ఎం లు ఉమాదేవి, అనూష, జి సరిత, ఆశ వర్కర్లు సంధ్య ,మంజుల, స్వరూప, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకై పాటుపడాలి

తొర్రూరు రూరల్ : విద్యార్థులు వారి ఉజ్వల భవిష్యత్తుకై పాటుపడాలని హెచ్ఎం లక్ష్మీనారాయణ అన్నారు. తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవం ప్రధానోపాధ్యాయులుగా గంధం జంపన్న, జిల్లా విద్యాశాఖ అధికారిగా కుమారి పాయం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి శేషవల్లి, సంగీతారాణి, ఏ మంజుల, వీరన్న, రామస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి నాగరాజు, డ్రాయింగ్ మాస్టర్ లక్ష్మయ్య, ఆఫీస్ సబార్డినేట్ విజయ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న స్వామిని దర్శించుకున్న నేతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఎర్రగట్టు వెంకన్న జాతరను బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి కవితా శ్రీధర్ దంపతులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ చింతల లక్ష్మణ్‌యాదవ్, ఆలయ పూజారులు అరుట్ల శ్రీధరాచార్యులు, వేదాంతం పార్థసారదాచార్యులు కవితాశ్రీధర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారి వెంట బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, ఆలయ ధర్మకర్తలు ఆరెపల్లి శ్రావణ్, బీఆర్ఎస్ నాయకులు, రాజేందర్, నలిగేటి సాంబయ్య, తదితరులున్నారు.

జాగృతి రాష్ట్ర నాయకులు కోరెబోయిన విజయ్‌కుమార్ గురువారం ఎర్రగట్టు వెంకన్న జాతరను సందర్శించి వెంకన్నస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఈవో పి.కిషన్‌రావు, చైర్మన్ చింతల లక్ష్మణ్‌యాదవ్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్‌లు వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్ రావు, ఆలయ సిబ్బంది సంజీవ్, రామక్రిష్ణ, సందీప్‌శర్మ, త్యాగరాజు, ఆరెపల్లి శ్రావణ్, వల్లాల శ్రీకాంత్‌గౌడ్, వీసం కర్ణాకర్‌రెడ్డి, పిట్టల కుమారస్వామి, రమేష్,భాస్కర్,విజయ్‌మోహన్, రాజేందర్, అనిల్, పెద్దమ్మ శ్రీనివాస్,మడ్డిశ్రీనివాస్‌గౌడ్, కందుకూరి సాయిచంద్, తదితరులున్నారు.

పూజారుల కుటుంబానికి ఆర్థికసహాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని చీకటయపాలెం గ్రామానికి చెందిన పెద్దగట్టు లింగమంతుల స్వామి పూజారి తండు పుల్లయ్య అనారోగ్య కారణంతో మరణించడంతో తన కుటుంబానికి పెద్దగట్టు దేవాదయ శాఖ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. దేవదాయ శాఖ చైర్మన్ కోడి సైదులు మాట్లాడుతూ తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతర అయినటువంటి లింగమంతుల స్వామి పండుగలో ప్రధాన పూజరు లుగా చికటాయపాలెం చెందిన తండ వంశస్తులు పూజరులుగ కావడం గొప్ప విశేషముఅని




అన్నారు. అందులో భాగంగా పూజారి అయినటువంటి తండ పుల్లయ్య మరణించడం ఎంతో బాధకరమైనటువంటి విషయం అన్నారు. గుడి పూజారులను ఎప్పటికీ ఆదుకుంటామని వారు అన్నారు. దేవాదాయ శాఖ ఈవో కుశలయ్య, దేవాలయ డైరెక్టర్లు చింతకాయల జానయ్య, మట్టెపెల్లి శ్రీనివాస్, మెంత బోయినా సింహాద్రి, కాస శ్రీనివాస్, మెంతబోయిన వెంకన్న, జటంగి వెంకటేశ్వర్లు, మొండి సత్తి దుర్గమ్మ, మరియు చికటాయపాలెం పూజరులు తండ రామస్వామి, తండ లింగయ్య, తండ కిష్టయ్య,తండ అశోక్, తండవెంకన్న, తండ లింగమూర్తి, తండరవి, తండ సురేష్, చీకటయపాలెం గ్రామ పెద్దలు చీదురాల చెందరయ్య, మనోజు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

హాకా చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



రాష్ట్ర హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ చై ర్మన్‌గా మచ్చా శ్రీనివాస్‌రావు నియమితులైన సందర్భంగా గురువా రం హైదరాబాద్ లో ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు, టిఆర్ ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ తోనుపుణురి సాయికృష్ణ, కొంతం ప్రవీణ్ ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



7

జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 10 మార్చి 2023



కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలి

గౌడ ఐక్యవేదిక జేఏసీ జిల్లా అధ్యక్షులు బిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు

డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలని గౌడ్ ఐక్యవేదిక జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుధాకర్ గౌడ్ కుమారున్ని చంపుతానని బెదిరిస్తూ హాస్పటల్ పేల్చేస్తామని, తమ అనుచరులు 100 కార్లలో తిరుగుతున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనడం దుర్మార్గం అన్నారు. సుధాకర్‌కు అతని కుమారునికి ఎటువంటి హాని జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కారు పోతుల యాదగిరి గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, గౌడ జేఏసీ రాష్ట్ర యూత్ నాయకులు కత్తి సాయి గౌడ్, గౌడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు అంతటి రమేష్, గౌడ్ లక్ష్మీదేవిపేట గౌడ సొసైటీ అధ్యక్షులు పెరుమండ్ల పున్నంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్సీ, బీసీ మైనార్టీల అభ్యున్నతి బీఎస్పీ తోనే సాధ్యం

నవతెలంగాణ -ములుగు

ఎస్సీ, ఎస్సీ, బీసీ మైనార్టీల అభ్యున్నతి బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జి బొట్ల కార్తిక్ అన్నారు. గురువారం వెంకటాపుర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ ఎండి సలీం పాషాను కండువా కప్పి బీఎస్పీ లోకి ఆహ్వానించారు. అనంతరం కార్తిక్ మాట్లాడుతూ నేటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ లు పేదరికంలో ఉన్నారంటే రాజ్యాధికారం లేకపోవడమే అన్నారు. తెలంగాణలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో 93 శాతం ఓట్లు ఉన్న బహుజనులం అందరం ఏకమై 2023 లో మన రాజ్యం ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఎస్పీ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు పసులాది ముఖేష్ ఎండి సలీంకు ములుగు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. అనంతరం సలీం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు ఇచ్చిన జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

రాజేందర్‌కు సేవ రత్న నేషనల్ అవార్డ్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రజలకు వైద్య సేవలు కరోనాకాలంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కరోనా బాధితులను గుర్తించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారికి సలహాలు సూచనలు తదితర సేవలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్‌ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఆర్‌ఎంపీ వైద్యులు చేపూరి రాజేందర్‌కు సేవారత్న నేషనల్ అవార్డు-2023 లభించింది. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాజేందర్‌కు అవార్డు ఇచ్చి సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. అవార్డు రావడం పట్ల మండల ఆర్‌ఎంపీ వైద్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు తాటికొండ ఐలయ్య రాష్ట్ర ఈసీ మెంబర్ వంగ కుమార్ స్వామి రమేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు అండగా శ్రీకాంత్‌గౌడ్

నవతెలంగాణ-దేవరుప్పుల

భాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు పెద్దమడూరు గ్రామానికి చెందిన యువకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. గ్రామంలోని నిరుపేద కుటుంబానికి నాగిళ్ల లాలమ్మ ఇటీవల మరణించింది. బాధిత కుటుంభ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం, క్వింటా బియ్యం అందించి ఆదర్శంగా నిలిచాడు. బబ్బూరి యాదగిరి, కారుపోతుల శ్రీనివాస్, బబ్బూరి నాగరాజు, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్ ,మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు,మాజీ ఎంపీటీసీ జోగు బిక్షపతి ,నాయకపు శేఖర్ ,చంద్రగిరి సంపత్, పెద్దగోని వెంకటయ్య, బబ్బూరి రవి,పెద్దగోని శ్రీనివాస్,బబ్బూరి శ్రీనివాస్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల)ను తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం, మహదేవ్‌పూర్ మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలికల)ను గురువారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ తనిఖీ చేసారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. మొత్తం రెగ్యులర్ ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు. డైనింగ్ హాల్ లో విద్యార్థులందరితో కలిసి భోజనం చేస వారితో సంభాషించారు. టిఫిన్‌లో మెనూ, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, డిన్నర్ టైమ్ ఆహార నాణ్యతపై ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, మొత్తం కంప్యూటర్‌లు, ప్రాజెక్టల లభ్యత తదితర విషయాలపై ఆరా



తీశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా కొన్ని కంప్యూటర్‌లు పనిచేయడం లేదని సంబంధిత ఉపాధ్యాయుడు నివేదించారు. అడాప్టర్‌లను అందించాలని అభ్యర్థించారు. తదనుగుణంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ అడాప్టర్లను అందించడానికి అంగీకరించారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవాలని అన్నారు.. ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, మిషన్ భగీరథ నీటి కనెక్షన్ , నీరు, సోలార్ లైట్లు, విద్యార్థుల ఆన్‌లైన్ హాజరు కోసం బయోమెట్రిక్ పరికరాల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై ఆయన మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులను హెడ్ మాస్టర్ పర్యవేక్షించాలన్నారు. అనంతరం 10వ తరగతి గదిని పరిశీలించారు. మెరుగైన ఫలితాల కోసం గిరిజన సంక్షేమ శాఖ 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందని, స్టడీ మెటీరియల్, న్యూట్రిషన్ కిట్‌లను పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రభుత్వ అవకాశాలన్నింటిని వినియోగించుకున విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

కొనసాగుతున్న లక్ష్మీనరసింహస్వామి జాతర

నవతెలంగాణ-రేగొండ

మండలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు వారం రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం వరకు సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి నిత్య నిధి జాతర మొక్కు బడి సేవలు కొనసాగాయి. సాయంత్రం స్వామివారిని మాడవీధుల గుండా ఊరేగించి కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఈ సంతర్భంగా మండపాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్లతో అలంకరించారు. సాయంత్రం జరిగే నాకబలి కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని పూజారులు అంగరంగ వైభవంగా జరిపించారు. మూడు రోజులుగా జాతరలో ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా చిట్యాల సీఐ పులివెంకటే ఆధ్వర్యంలో రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం ఎస్‌ఐలు శ్రీకాంత్ రెడ్డి, కష్ణ ప్రసాద్, రాజు, అభినవ్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించి జాతర విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారు. తాగునీరు, పారిశుధ్య పనులు,స్నానపు ఘట్టాలు ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్నారు. జాతరకు వచ్చే వారికి రేగొండ పిహెచ్‌సీ వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాగా నాకబలి కార్యక్రమంతో జాతర ముగిసినట్టు ఆలయ ఈవో బిళ్ళ శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్రావు, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహేందర్, ఆలయ డైరెక్టర్లు తిరుపతి, సుమన్, లింగయ్య, శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది రవీందర్ శ్రవణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.... ఆరుగురు కూలీలకు గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-పాలకుర్తి

అడవి పందులు అడ్డం రావడంతో ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు కూలీలకు గాయాలైన సంఘటన గురువారం రాత్రి మండలంలోని ముత్తారంలో చోటుచేసుకుంది. స్థానికులతో పాటు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హై పవర్ టెన్షన్ విద్యుత్తు పనులు ముగించుకొని బీహార్ రాష్ట్రానికి చెందిన 15 మంది కూలీలతో గమ్యస్థానానికి వెళుతున్న ట్రాక్టర్కు ఒక్కసారిగా అడవిపందులు అడ్డు రావడంతో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడిపోయింది. ఒక్క అడవి పంది అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా





పడటంతో 15మంది కూలీలల్లో ఆరుగురికి తీవ్రంగా గాయాలయి. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్టు పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

కన్నతండ్రే నాఇంట్లో ఎన్ని రోజులుంటావని, వెళ్లిపొ మ్మనడంతో మనస్థాపం చెంది ఓ మహిళా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన కోట కొమురయ్యకు ఇద్దరు కూతుర్లు, ఇద్దరికీ వివాహం చేశాడు. చిన్న కూతురైన గయిని రాధిక (36)ను మీదికొండ గ్రామానికి చెందిన గయిని రాజుతో వివాహమైంది.

ఇటీవల తండ్రి కొమురయ్య ఇంట్లోనే కూతురు అల్లుడు ఉండటంతో తరచూ గొడవపడేవారు. ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మరణించింది. భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎం శంకర్ నాయక్‌ను గురువారం జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.



నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రవీందర్ నాథ్‌ను సాధారంగా ఆహ్వానించారు.



ఏప్రిల్ 4న హైదరాబాద్‌ను ముట్టడిస్తాం'

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

ఎస్సీ వర్గీకరణ సాధనకై, బీజేపీ ప్రభుత్వ మెడలు వంచేందుకు మాదిగ సమాజాన్ని మరో యుద్ధానికి సిద్ధం చేయడానికి మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల సంగ్రామ పాదయాత్రలు చేపట్టామని, ఏప్రిల్ 4న హైదరాబాద్ ను ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ అన్నారు. మండలకేంద్రానికి గురువారం పాదయాత్ర బృందం చేరుకోగా నియోజక వర్గ ఇంచార్జీ చాడ ఏలీయా ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో గత ఏడు దశాబ్దలకు పైగా తమ జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోచుకుంటున్న కులాలకు తొత్తుగా వ్యవహరిస్తూ, రిజర్వేషన్ల కోసం నిరీక్షిస్తున్న కులాలకు బీజేపీ ద్రోహం చేస్తుందని మండిపడ్డారు. దేశంలో అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందని, నేటికీ తొమ్మిది ఏండ్లుగా సంపూర్ణ మెజారిటీతో దేశాన్ని పరిపాలిస్తు కూడా వర్గీకరణ చేయకుండా మాదిగలను ఉప కులాల ప్రజల్ని ఘోరంగా మోసం చేసిందని అన్నారు. బీజేపీ మాటలకు, హామీలకు, ఆచరణకు ఏ మాత్రం సంబందం ఉండదని అన్నారు. ప్రజలను నమ్మించడంలో, నమ్మిన ప్రజలను నట్టేట్ట ముంచడంలో బీజేపీ నంబర్ వన్ స్థానంలో ఉంటుందని ఎద్దేవా చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీనీ పాతరరేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు ఇనుముల అనిల్, బొట్ల మహేష్, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నలిమేల నాగరాజు, మంద శ్రీను, ఆరూరి శ్రీనివాస్, జీడీ జీవన్, గోవింద ఇస్సాకు, గాదె శ్రీధర్, గుర్రం నవీన్, కాంగ్రెస్ నాయకులు ఐలపాక శ్రీనివాస్, వసంత్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యోగుల న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులుగా బలుగూరి సంజీవయ్య

నవతెలంగాణ - ములుగు

జిల్లా సామాజిక ఉద్యోగుల న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గా బలుగూరి సంజీవయ్యను గురువారం ఏకగ్రవంగా ఎన్నుకు న్నట్లు



సామాజిక న్యాయవిధిగా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యాసిన్ తెలిపారు. సంజీవయ్య తెలంగాణ పోరాటంలో సామాజిక ఉద్యమాలలో పనిచేస్తూ సామాజికంగా వెనుకబడిన పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశాడన్నారు. ఎంతో మంది పేదవారికి సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈతని సేవలు సమాజానికి అవసరం అని గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమించారన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన వారందరికీ సంజీవయ్య కృతజ్ఞతలు తెలిపారు.